
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 23 మార్చి 2024 | 12 పేజీలు

## రచ్చకెక్కిన నామినేటెడ్
# పదవుల పంచాయితీ



- పదవుల ఎంపిక తీరుపై నాయకుల అసంతృప్తి
- కాంగ్రెస్ పార్టీలో మొదలైన ఆధిపత్య పోరు..??
- ఒక వర్గానికి చెందిన వారికే దక్కాయని విమర్శ
- మంత్రి పొన్నంను సంప్రదించకుండా పదవుల నియామకం..??

సూర్య కరీంనగర్ ప్రతినిధి
బోనాల వెంకటేశ్

రాష్ట్రంలో ఇటీవల జరిగిన నామినేటెడ్ పోస్టుల ఎంపిక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య పంచాయితీకి దారితీసింది. ఇటీవల నియమించిన నామినేటెడ్ పోస్టుల భర్తీలో తమకు అన్యాయం జరిగిందని పలువురు కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో రగులుతున్నారు. పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీకి విధేయతగా పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్ట్ ద్వారా తగిన గౌరవం ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిందని... ఇప్పుడు ప్రభుత్వ ఏర్పడిన తర్వాత వాటిని భర్తీ చేసే క్రమంలో తమకు అన్యాయం జరిగిందని... ఒక వర్గానికి చెందిన నాయకులకు మాత్రమే పదవులు దక్కయని పలువురు నాయకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

2 లో



## జోరుగా కొనసాగుతున్న
# గంజాయి, డ్రగ్స్ వ్యాపారం?

సూర్య శంకరపట్నం

శంకరపట్నం మండలంలో గంజాయి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల అన్న చందంగా సాగుతుంది. ఈ వ్యాపారం సిగరెట్లు, బీడీలలో మత్తు పదార్థమైన గంజాయిని డ్రగ్సను అమర్చి వ్యాపారం కొనసాగిస్తున్నారు. హుజరాబాద్, జమ్మికుంట, కరీంనగర్, వీణవంక, సైదాపూర్ మండలాల నుండి ఇక్కడికి వ్యాపారులు అమ్ముతున్నట్లు తెలుస్తుంది. కేశపట్నం మండలం కేంద్రానికి చెందిన ఒక రైస్ మిల్ వ్యాపారి కూడా ఈ దండాలు కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తుంది. కరీంనగర్ నుంచి తీసుకువచ్చి అమ్ముతున్నట్లు, విశ్వసనీయ వర్గాలు తెలుపుతున్నాయి. అయితే ఈ వ్యాపారం పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ డ్రగ్స్ వల్ల మండలానికి చెందిన యువకులు మరణించినట్లుగా ప్రజలు భావిస్తున్నారు. ఈ మరణాలను సహజ మరణాలుగా కుటుంబ సభ్యులు ఖననం చేస్తున్నారు. గుంపులు గుంపులుగా చేరి పలు రకాల సిగరెట్స్‌లలో ఈ మత్తు పదార్థాన్ని గుట్టుగా అమర్చి వ్యాపారులు అమ్ముతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల సైదాపూర్ మండలం **(మిగతా 2లో)**

## గుర్తుతెలియని మహిళపై
# అత్యాచారం, హత్య

**- బీహార్ కార్మికులు ఉన్న అద్దెగదిలో సంఘటన**

సూర్య రాజన్న సిరిసిల్ల



సిరిసిల్ల పట్టణం అనంత నగర్‌లో బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికులు అద్దెకు ఉంటున్న గదిలో గుర్తుతెలియని మహిళ శవం లభించింది. మృతదేహం కుళ్ళిపోయి దుర్గంధం రావడంతో స్థానికులు శుక్రవారం తెల్లవారుజామున పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి పట్టణ సీఐ రఘుపతి సిబ్బందితో చేరుకుని దర్యాప్తు చేపట్టారు. బీహార్‌కు చెందిన నిర్మాణ రంగ కార్మికులు అద్దెకు ఉంటున్న గదిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇంటి యజమాని తెలిపిన వివరాల ప్రకారం మొత్తం ఆరు మంది బీహార్ కార్మికులు గదిలో అద్దె కుండగా, నలుగురు ఇటీవలే సొంత రాష్ట్రానికి వెళ్లిపోయారు. గదిలో ఉంటున్న మరో ఇద్దరు బీహార్ కార్మికులు కూడా రెండు రోజులుగా కనబడట్లేదు. గది నుంచి దుర్గంధం రావడంతో స్థాని కులు పోలీసులకు సమాచారం అందించగా హత్యోదంతం వెలుగు చూసింది. అద్దెకు ఉన్న బీహార్ కార్మికులు ఫరారీలో ఉన్నట్లు సమా చారం. మద్యం మత్తులో కార్మికులు మహిళపై హత్యచారానికి పాల్పడి, హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. పూర్తిగా నగ్నంగా రక్తం మడుగులో ఉన్న మహిళ మృతదేహంతో పాటు గదిలో మద్యం సీసాలు లభించాయి.ఇదిలా ఉండగా మృతురాలికి ,బీహరీ కార్మికులకు సంబంధ మేమిటి? మృతి చెందిన మహిళ ఎవరు అన్న విషయాలు తెలియాల్సి ఉంది. పట్టణ సీఐ రఘుపతి నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

# చేయికి జై జై... కారుకు బై బై...

7 లో

సూర్య రాజన్న సిరిసిల్ల.



# పెద్దపల్లి కాంగ్రెస్ సీటు వంశీకే

సూర్య కాల్వ శ్రీరాంపూర్

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్
- నాడు తాత.. 30 ఏళ్లకు మనవడు.
- యువ నేతగా గుర్తింపు..

2 లో



# రచ్చకెక్కిన నామినేటెడ్ పదవుల పంచాయితీ

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , మహిళా కమిషనర్ చైర్ పర్సన్ గా నేరెళ్ల శారద,ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా అయిత ప్రకాష్ రెడ్డి,గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా యం.డి.రియాజ్ కు నామినేటెడ్ పదవులు దక్కాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మంత్రులు దుదిళ్ళ శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఈ నియమకాలు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ను సంప్రదించకుండా జరగాయని... దీనిపై మంత్రి తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలుస్తుంది. దీనితో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య పోరుతో మొదలైందని పలువురు భావిస్తున్నారు. పదవుల ఎంపికపై స్థానిక మంత్రికి సమాచారం ఇవ్వకపోవడంపై అసంతృప్తితో ఉన్న నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. పార్టీలో ఎన్నో ఏళ్లుగా అధికారం లేకున్నా కూడా పార్టీని నమ్ముకుని ఉన్న చాలామందికి అన్యాయం జరిగిందని వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల కరీంనగర్ అసెంబ్లీ స్థానాన్ని పోటీ చేసిన పురమల్ల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నేత పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ తమకు నామినేటెడ్ పోస్టులు వస్తాయని ఎదురు చూశారు. వారికి రాకపోవడంతో పార్టీలో తగిన గుర్తింపు లభించలేదని పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరిగిందని అంటున్నారు. పదవుల నియామకంలో ఏకపక్ష ధోరణి అవలంబించారని.. వీటి విషయమై నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఏది ఏమైనా నామినేటెడ్ పదవుల నియామకాలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య పోరు మొదలైందని తెలుస్తుంది.

# పెద్దపల్లి కాంగ్రెస్ సీటు వంశీకే



సూర్య కాల్వ శ్రీరాంపూర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పెద్దపల్లి అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను ఖరారు చేసింది. పెద్దపల్లి మాజీ ఎంపీ కాకా వెంకటస్వామి తనయుడు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడికి ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి టికెట్ కేటాయించి గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర తీసింది. డాక్టర్ జి వివేకానంద తనయుడు గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా రాజకీయ అరంగేట్రం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేతకాని, మాజీ ఎంపీ సుగుణ కుమారి లను పక్కనపెట్టి యువ నేత వంశీకృష్ణకు టికెట్ ప్రకటించడంతో కాకా, వివేక్ అభిమానుల్లో సంబరాలు ప్రారంభమయ్యాయి.

**నాడు తాత.. నేడు మనవడు..**

పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుండి అత్యధిక పర్యాయాలు విజయం సాధించిన వెంకట స్వామి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత పదవుల్లో అనేక బాధ్యతలు నిర్వర్తించి తనకంటూ దేశంలోనే ఒక మార్కును తెచ్చుకున్నారు. ఇప్పుడు 30 ఏళ్ల తర్వాత వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ తాత ఆశయాల కోసం పెద్దపల్లి ఎంపీగా అరంగేట్రం చేయనున్నారు. పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యుడు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ కు మాట ఇచ్చినట్లుగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో తనదైన రీతిలో చక్రం తిప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 30 ఏళ్లు తన రాజకీయ ప్రస్థానం కొనసాగించిన కాకా ఆశయాలతో రాజకీయ అరంగేట్రం చేస్తున్న వంశీకృష్ణ రాజకీయ ప్రస్థానం పై ఆసక్తి నెలకొంది.

**యువ నేతగా గుర్తింపు..**

మృదు స్వభాషి అయిన యువనేతగా కలుపుగోలుగా యువతకు ఆదర్శప్రాయుడైన గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా అత్యంత మెజార్టీతో గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధమయ్యారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అప్పుడు కాకా ఆధ్వర్యంలో మొన్న జి వివేకానంద ఆధ్వర్యంలో ప్రస్తుతం వంశీకృష్ణ ఆధ్వర్యంలో విశాఖ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజల హృదయాల్లో నిలిచిన గడ్డం కుటుంబం వినయం విధేయతకు గడ్డం కుటుంబమే కేరాఫ్ గా నిలిచింది. ఎంపీ అంటేనే వెంకటస్వామి కుటుంబం, వెంకటస్వామి కుటుంబం అంటేనే ఎంపీ అనేలా ప్రజల్లో నాటుకు పోయిందనడంలో అతిశయోక్తి లేదు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ తమ సేవలు అందిస్తూ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తున్న కాకా కుటుంబం ఈసారి పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించడం సత్యమని ప్రజలు పేర్కొంటున్నారు. పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీకృష్ణ పర్యటిస్తూ ప్రజా ప్రతినిధుల నాయకుల కార్యకర్తల మద్దతు కోరుతూ అత్యంత ఉత్సాహంగా తనదైన చర్యలో రాజకీయ అడుగులు వేస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంటు టికెట్టు గడ్డం వంశీకృష్ణకు కేటాయించడంతో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. వంశీకృష్ణకు టికెట్ కేటాయించడానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలకు గడ్డం అనుచర వర్గం కృతజ్ఞతలు తెలుపుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు ఎమ్మెల్యే స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా కాంగ్రెస్ గాలి వీచినట్లయితే వంశీకృష్ణ గెలుపు నల్లేరు మీద నడికే కానుంది.

## పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దండి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థల్లో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వారధి సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో నిరుద్యోగ యువతకు కల్పించిన ఉద్యోగ అవకాశాలు, దీంతోపాటు ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు పలు అంశాలపై కలెక్టర్ చర్చించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. వారధి సొసైటీ కార్యక్రమాలను మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో అనేక పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు ఐటి టవర్ ఉందని తెలిపారు. ఇందుకు పరిశ్రమల జీఎం, వారధి సొసైటీ కలిసి నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించే అంశంపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాలపై యువత దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇందుకు వారికి సమగ్రంగా శిక్షణ అందించాలని, ఉద్యోగాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు అనుగుణంగా మరోచోట లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మౌలిక వసతులు ఉన్న ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై యువత దృష్టిసారించాలని తెలిపారు. అలాగే మూడు నెలల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో డిఫరెంట్ ఉద్యోగాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు పకడ్బందీగా కల్పిస్తూ, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాల నియామకం కోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ చైర్మన్గా, కన్వీనర్ గా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ జి ఆంజనేయులు, జెడ్పి సీఈవో శ్రీనివాస్, డీఈఓ జనార్ధన్ రావు, డిఐసి జీఎం నవీన్ కుమార్, మెప్మా పీడీ రవీందర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఎస్సీ డెవలప్మెంట్ డిడి నతానియల్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్ కిరణ్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దేవేందర్ రావు, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న గంజాయి, డ్రగ్స్, వ్యాపారం?

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోని ఒక గ్రామానికి చెందిన యువకుడు డ్రగ్స్ సేవించడం వల్లనే చావు బతుకుల మధ్య పుట్టుమిట్టాడుతున్నాడు. ఆ తల్లిదండ్రులకు వైద్య ఖర్చులకు ఆదాయం లేక ఇంటి వద్దనే ఉంచుతున్నారని తెలిసింది. కేశవపట్నం మండల పరిధిలోని విరివిగా దొరుకుతుంది అని ప్రజలు భావిస్తున్నారు. ఈ వ్యాపారాన్ని సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే కొంతమంది మరణించారని? మరి కొంతమంది యువకులు మంచాల బారిన పడ్డారని తెలిసింది? ఏది ఏమైనాప్పటికీ ఈ గంజాయి డ్రగ్స్ వ్యాపారాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుచున్నారు.




## ప్రతి యువత ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

### - తహసిల్దార్ ఏం.ఏ. ఖయ్యూం

సూర్య, రాయికల్

ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి యువతీ యువకులు తప్పనిసరిగా రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని రాయికల్ తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం అన్నారు. రాయికల్ పట్టణంతోపాటు ఇటిక్యాల గ్రామంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ,గ్రామాలలో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.ప్రతి యువతి యువకులు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని,ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధమని, తమకు నచ్చిన నాయకులను ఎన్నుకునేందుకు ఓటు ఉపయోగపడుతుందని,కాబట్టి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమకు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, అంగన్వాడీలు,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు అందరి బాధ్యత

### -స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్

సూర్య జగిత్యాల ప్రతినిధి:

ఓటు వేయడం అందరి బాధ్యతగా గుర్తించాలని స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్ అన్నారు .శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సమావేశ హాలు లో సీనియర్ సిటిజెన్లకు లోక సభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో వయోధికులకు ఓటు హక్కు అవగాహన కల్పించిన, వృద్ధుల సంరక్షణ కేసుల పరిష్కారం కోసం కృషి చేసిన 36 మంది సీనియర్ సిటిజీన్స్ ప్రతినిధులను అధికారులు సన్మానించారు. అనంతరం స్వీప్ అసిస్టెంట్ జిల్లా అధికారి మాట్లాడుతూ సమాజంలో ఓటు ప్రాధాన్యత తెలుపాల్సిన బాధ్యత సీనియర్ సిటిజెన్లపై ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో 85 ఏళ్లు నిండిన వయోధికులకు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని, వారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి వాణిశ్రీ, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివా నందం, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఓజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్, వి ఫీల్డ్ అధికారి కొండయ్య, సూపరెండేంట్ చంద్రమోహన్, వివిధ మండలాల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ ఆస్తులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**-పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కార్పొరేటర్ స్థాయి నుండి ఎంపీగా ఎదిగిన బండి సంజయ్ కు వేల కోట్లు ఎలా వచ్చాయో శ్వేత పత్రం విడుదల చేయాలి అని పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ రేపు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ మరోసారి గెలుపొందనున్నారని బిజెపి శ్రేణులు భ్రమ పడుతున్నారని, ఐదు సంవత్సరాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం తప్ప కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని బండి సంజయ్ కి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని బిజెపి శ్రేణులు గుర్తించాలి. గుట్కా మట్కా లాంటి చిల్లర వ్యాపారాలు చేసుకునే బిజెపి నేతలకు పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి లేదనీ అన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ టు తిరుపతి రైలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం, పాస్పోర్ట్ కేంద్రం, నియోజకవర్గ స్థాయిలో కేంద్రీయ విద్యాలయాలు, బీడీ కార్మికుల ఆసుపత్రి, ఎఫ్ఎం రేడియో స్టేషన్, మోడల్ స్కూల్, సైనిక్ స్కూల్, స్పోర్ట్స్ స్కూల్ లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, పదవి కంటే పార్టీ ముఖ్యమనే సిద్ధాంతాన్ని నమ్మిన పొన్నం ప్రభాకర్ గారు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుండి పోటీ చేయాలని నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు కోరినప్పటికీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకే వారు హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలవడం జరిగిందని, హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై ఉద్యమం, నియోజకవర్గస్థాయిలో ప్రజల సమస్యలు రైతాంగ సమస్యలు తదితర అంశాలపై వారు చేసిన పోరాటం ఽటిమను, ప్రజా సమస్యలను పరిష్కరించాలనే వారి పట్టుదలను విద్యార్థి దశ నుండి ఎంపీగా దిగిన వారి నాయకత్వ లక్షణాలను గుర్తించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు వారిని గెలిపించడం జరిగిందని అది వారి గొప్పదనం అని అన్నారు. బండి సంజయ్ సమర్ధుడైన నాయకుడు అయితే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి ఎందుకు తొలగించినారో వాస్తవాలు తెలియజేయాలి బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన బండి సంజయ్ రాష్ట్రానికి గాని హిందూ సమాజానికి కానీ ఒరగబెట్టింది ఏమిటి, 30 రోజుల్లో ఆరు నియోజకవర్గాల్లో ప్రజా హిత యాత్ర చేపట్టిన బండి సంజయ్ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కంటే తనకు తాను సొంత డబ్బా కొట్టుకునే ప్రయత్నమే చేశారు బండి పాదయాత్ర చేపట్టిన నియోజకవర్గాల్లో ఒక్క సీటు గెలవక పోవడమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రోళ్ళ సతీష్, మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 31 వరకు 100 % పన్ను వసులు చేయాలి

**- కమీషనర్ అయాజ్**

**సూర్య జమ్మికుంట 01**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, నల్ల పన్నుల వసూళ్లు ఈ మార్చి 31 వ తేదీ వరకు 100% వసూలు చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ అయాజ్ మంగళవారం అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్ ఐ భాస్కర్ ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో మున్సిపల్ కమీషనర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 84% వసూళ్లు పూర్తి చేసారని, మిగిలిన మొత్తం త్వరగా పూర్తి చేయాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలతో పోలిస్తే జమ్మికుంట మున్సిపాలిటీ ముందుండాలని ఆలా ముందుండాలంటే దానికి పూర్తిగా మీరు వసూలు చేసే పన్నుల ద్వారానే సాధ్యపడుతుందని అయన అన్నారు. ఈ నెల 31 వరకు ఉన్న 90% రిబేట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఇంటిపన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని కమీషనర్ అయాజ్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో మహేష్ తో పాటు వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రంలోని ప్ర ముఖ వ్యాపారవేత గాజుల రమాదేవి-శ్రీనివాస్ కుమారుడు నందన్ (చోటు) ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ముదిరాజ్ మహిళ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప, నాయకులు బండారి తిరుపతి, గాజుల వెంకటేశ్వర్లు, గాజుల జయరాం, వంగ బిక్షపతి, విలేజ్ అధ్యక్షులు మొలుగూరి సదానందం, రఘుపతి, స్రవంతి, ఉన్నారు.

## మేముసైతం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో సాముహిక శ్రీమంతాలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని కోతిరాంపుర్‌లో గల అంగన్వాడి కేంద్రంలో మేముసైతం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో సాముహిక శ్రీమంతాలు, సాముహిక అక్షర ఆభ్యాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరు అయిన అర్డివో మహేశ్వర్, డిఎంహెచ్వో సుజాత, స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చకిలం స్వప్న శ్రీనివాస్ ,అంగన్వాడి టీచర్ స్వరూప రాణి గర్భిణులు జాగ్రత్త వహించాలి.పౌష్టిక అహారాన్ని తీసుకోవాలనీ, పోషక అహారం తీసుకుంటే బిడ్డ ఎదుగుదల బాగుంటుంది అని అన్నారు గర్భం నుండే జాగ్రత్త వహించాలని తెలియజేయడం జరిగింది.

## ప్రమాదాల నుండి ప్రజలను కాపాడండి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మలుపు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నుండి ప్రజలను కాపాడాలని శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్యకు ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఎండి. ఖాలీక్ హుస్సేన్, వేల్పుల రత్నం, కొలిపాక సమ్మయ్య లు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న మూలమలుపు ఎన్నో ప్రమాదాలకు కారణమవుతుందని, ఆ ప్రాంతంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను అక్కడి నుండి తరలించాలని అన్నారు. బస్టాండ్ ముందు డివైడర్ల మధ్య కొంతమంది వ్యక్తులు దారులు తీస్తున్నారని, వాటిని మూసివేయాలని, జమ్మికుంట రోడ్డు లోని సింగిల్ విండో బ్యాంకు ముందు ప్రమాదాలు జరుగుతున్నందున స్పీడ్ బ్రేకర్లు వేయాలని వారు కోరారు.

## పోలంపల్లిలో పోషణ అభియాన్ కార్యక్రమం



**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పొలంపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పోషకాహార అవగాహన కార్యక్రమం, ప్రపంచ జల దినోత్సవం లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలు తీసుకోవలసిన సమతుల ఆహారం పోషణ్ బి పడాయి బి అనే అంశంలో భాగంగా సమతుల ఆహారం చిరుధాన్యాలు పూర్వ ప్రాథమిక విద్య అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంగ శ్రీనివాస్, మడ రవీందర్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎం తిరుమల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి రేణుక, డి రాజేశ్వరి, సుమలత, వివో లు ,ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## అక్షయ కళాశాలలో ఉత్సహంగా ఫేర్ వెల్ హంగామా

**సూర్య,కరీంనగర్ రూరల్,**





కరీంనగర్ అక్షయ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫేర్వెల్ పార్టీ సంబరాలు "విదై సమారోహ్ 2024" పేరుతో ఉత్సాహంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది ఒక ఆయుధం దీనిని వినియోగించుకోవాలని, ఉన్నత విద్య కోసం ప్రణాళికలను రూపొందించుకోవాలని, వ్యక్తిత్వ వికాసన్ని అభివృద్ధి చేసుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావలని తెలపారు. ప్రతి సంవత్సరంలాగే చాలా మంది విద్యార్థులు ఎంఎన్సి కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు శ్రీతేజ జాతీయ సాహస శిబిరంలో మరియు ఉషశ్రీ నేషనల్ యూత్ ఫెస్టివల్లో పాల్గొనడం కళాశాలకు గర్వకారణం అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన డాన్సులతో, వివిధ రకాల పాటలతో విద్యార్థుల సంబరాలు అంబరాన్ని అంటినాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.శైలజా, ఎన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు జాతీయ స్థాయిలో ర్యాంకులు,

**సూర్య,కరీంనగర్ రూరల్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు జాతీయ స్థాయి మ్యాథ్స్,సైన్స్ ఒలంపియాడ్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు చైర్మన్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా శుక్రవారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ నరేందర్ రెడ్డి అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థులందరికి గణిత శాస్త్రంలోని పలు సంస్కరణలను శ్రీ శ్రీనివాస రామానుజన్ తెలుపుబడిన సూత్రాలను తెలుపాలని అన్నారు,ప్రముఖ పోటి పరీక్షల సంస్థ అయిన ఒఎంఎన్ అకాడమి వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి మ్యాథ్స్ ఓలంపియాడ్ లో పాఠశాలకు చెందిన పి. మయాంక్ రెడ్డి. ఎ. విహాన్ కృష్ణ. 3వ తరగతి, రహమాన్, ఆరాధ్య, క్రిషిక్ ప్రిన్స్, 4 వతరగతి తదితర విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా బహుమతులను గెల్చుకున్నారని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్వహణ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి రథోత్సవం

**సూర్య జమ్మికుంట**



అపర శబరిమలగా ఖ్యాతి పొందిన జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవ సందర్భంగా ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ఇందులో భాగంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని శివాలయం నుండి అయ్యప్ప స్వామి రథయాత్రను వైభవంగా నిర్వహించారు మహిళలు కళాకారులు వివిధ నృత్యరూపకాలను ప్రదర్శిస్తూ కోలాటాలు శరణు ఘోషలతో రథయాత్రను శోభాకృతం చేశారు పట్టణ ప్రధాన వీధుల నుండి అయ్యప్ప స్వామి ఆలయం వరకు జరిగిన రథయాత్రలో ప్రముఖ వేద పండితుడు వెంకటేష్ శర్మ ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజశేఖర్ రావు ఆలయ చైర్మన్ సిరిమల్లె జయేందర్ సభ్యులు మామిడాల మనోహర్ అనుమాస రాజేందర్ జగదీశ్వర్ రాజేంద్రప్రసాద్ ప్రతాపరెడ్డి వెంకటరెడ్డి శ్రీధర్ శ్రీనివాస్ సాంబయ్య అశోక్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com

జగిత్యాల

శనివారం 23 మార్చి 2024



# వైభవంగా శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ తిరు కళ్యాణ మహోత్సవం

**సూర్య- కోరుట్ల**



పట్టణములోనిఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అరణీమదనం ,అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం ,శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం సముద్రాల శ్రీరామమాచార్యుల వైదిక నిర్వహణలో అత్యంత వైభవంగా నిర్వహించగా ఇట్టి కళ్యాణ మహోత్సవంలో బూరుగు రామ స్వామి గౌడ్ సుభద్ర దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా విచ్చేసిన భక్తుల కోసం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు . యజ్ఞచా ర్యులు సముద్రాల శ్రీరామాచా ర్యులు, శ్రీనివాసా చార్యులు, శివకుమా రాచార్యులు, మాధవాచార్యులు, శ్రీకాంతా చార్యులు ,ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి ,చౌటుకూరి అంజయ్య గౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర్ రావు, కోటగిరి మహేష్, గంగాధర్, పురుషోత్తం, చిలుక గంగాధర్, రంగు రమేష్, శ్రీనివాస్, సతీష్, భూమయ్య ,చందు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ ప్రారంభం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద గ్రామానికి చెందిన మార్గం శోభన్ తమఅమ్మమ్మ సామల్ల గంగుబాయి, తండ్రి మార్గం కిషన్ లజ్ఞాపకార్థం 50వేల రూపాయలతో బస్టా ప్ నిర్మాణం చేపట్టారు. అట్టి బస్ స్టాప్‌ను ఈరోజు మార్గం శోభన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిల సురేష్ గౌడ్ హాజరై ప్రసంగించారు. గ్రామానికి చెందిన శోభన్ విశాల హృదయంతో ప్రయాణికుల సౌకర్యార్థం వారి అమ్మమ్మ, తండ్రిపేరు మీద బస్టాప్ నిర్మాణం చేపట్టడం అభినందనీయం అన్నారు. గ్రామస్తులకు ఉపయోగపడే బస్టాప్ నిర్మించిన శోభన్‌ని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పల్లి తుక్కయ్య, శ్రీనివాస్, మల్లయ్య, లక్ష్మీరాజం, మల్లేశం, ప్రశాంత్, భూమేష్, వెంకయ్య, హరికృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంఘ భవన ప్రారంభోత్సవానికి మున్సిపల్ చైర్పర్సన్ కు ఆహ్వానం

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని భవాని నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈ నెల 24 న జరిగే వారి నూతన సంఘ భవన ప్రారంభోత్సవానికి జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడు వాల జ్యోతి లక్ష్మణ్ ను శుక్రవారం వారి నివాసంలో కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భవాని నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాటిపర్తి మాధవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంబాజీ నాయక్, కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంపై జరిమానాలు

**సూర్య కోరుట్ల టౌన్**

పట్టణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న వారిపై జరిమానాలు విధించినట్లు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తెలిపారు. పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు కిరాణా షాపులు హొటల్స్ తమ రెస్టారెంట్లు మరియు బేకరీలలో కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. బట్ట సంచులు వాడకంపై అవగాహన కల్పించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, రమేష్,రాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## పరిశుభ్రత ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్లను సీజ్ చేస్తాం

**-మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**



**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో ఉన్న వాటర్ ప్లాంట్ల యజమానులు పరిశుభ్రత ప్రమా ణాలు పాటించాలని పాటించని వారిపై భారీ జరిమానా లు విధించ డంతోపాటు వాటర్ ప్లాంట్లను సీజ్ చేయడం జరుగుతుందని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి హెచ్చరించారు. శుక్రవారం పట్టణం లోని పలు వాటర్ ప్లాంట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇటీవల యజమా నులతో సమావేశం నిర్వహించి పరిశుభ్రత ప్రమాణాలు పాటించడంతోపాటు వాటర్ ప్లాంట్ నడపడానికి కావలసిన లైసెన్సులు కలిగి ఉండాలని కోరినప్పటికీ కొన్ని వాటర్ ప్లాంట్లు పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రమైన బాటిళ్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అపరిశుభ్రమైన బాటిళ్లలో నీటిని సరఫరా చేస్తున్న వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరిగింది. వాటర్ ప్లాంట్ లా లో తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని అలా కాకుండా ప్రజారోగ్యానికి భంగం కలిగే విధంగా పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోతే భారీ జరిమానాలు విధించడంతోపాటు వాటర్ ప్లాంట్లను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య ,రమేష్ ,రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి

**- ఎస్సై సందీప్**



**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున కొడిమ్యాల పోలీస్ శాఖ, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గత నెల నల్లగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతరలో సేవలు అందించిన 30 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు స్థానిక ఎస్సై సందీప్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి సేవా గుణం అలవర్చుకోవాలని సూచించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక దృక్పథాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్. బాలకృష్ణారెడ్డి, అధ్యాపకులు ఎం. ప్రవీణ్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం సందర్భంగా వ్యాపార సమయాల్లో మార్పు

**సూర్య జగిత్యాల**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వ్యాపార వాణిజ్య కేంద్రాలను రాత్రి పూట కూడా తెరుచుకునేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు జగిత్యాల అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సురేంద్ర కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్షల్లో ఉండి ఇస్తార్ విందు ముగించుకొని రాత్రి వేళల్లో షాపింగ్ ఇతర సామాగ్రి ఆవసరాల కోసం దుకాణ సముదాయలకు వెళుతుంటారని, వారి అవసరాల నిమిత్తం దుకాణ సముదాయాల యజమానులు రాత్రి వేళలో దుకాణాలు, వ్యాపార సంస్థలు ఎక్కువ సమయం తెరుచుకోవడానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.

## వృద్ధురాలి మెడలోని పుస్తెలతాడు చోరి

**సూర్య వెల్గటూర్**



మండల కేంద్రం వెల్గటూర్ లోని గుమ్ముల నర్సమ్మ అనే వృద్ధురాలి మెడలోని రెండుతులాల పుస్తెల తాడు శుక్రవారం తెల్లవారు జామున గుర్తుతెలియని వ్యక్తి లాక్కొని పారిపోయాడు. వివరాల్లోకి వెళితే ఉదయం నిద్రలేచిన ఆమె కాలకృత్యాలు తీర్చుకొనుటకు బయటికి రాగా అదే సమయంలో గుర్తుతెలియని దుండగుడు ఒక్కసారిగా ఆమె మెడలోని పుస్తెల తాడును లాగడంతో చైన్ తెగింది. కొన్ని గుండ్లు అక్కడే పడిపోగా చేతికందిన గొలుసుతో అగంతకుడు పారిపోయాడు.దుండగుడు నీలిరంగు టి షర్ట్ ధరించినట్లు వృద్ధురాలు చెబుతుంది. దొంగిలించు కెల్లిన బంగారం విలువ 1 లక్ష 35 వేలు ఉంటుందని తెలిసింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**

**సూర్య జగిత్యాల**



పట్టణ సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారా నికి కృషి చేస్తా అని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలో 25వ వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యపై స్థానికులు మున్సిపల్ చైర్ పర్సన్ కు ఫిర్యాదు చేయగా డ్రైనేజీ పరిసరాలు శుక్రవారం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. స్థానిక మహిళలను కలిసి వారి వార్డు సమస్యలను విని పరిష్కారానికి హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక నాయకులు తోపరపు రజినీకాంత్, 17వ వార్డు కౌన్సిలర్ సిరికొండ పద్మ ప్రజలు, పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన కోరుట్ల సేవాదళ్ సభ్యుడు

**సూర్య,కోరుట్ల టౌన్**



పట్టణంలోని మమత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సల్మా ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న దానవేని నరసింహ రక్తదానం చేశాడు. రక్తదానం చేసిన నరసింహను ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది మరియు రోగి బంధువులు అభినందించారు.



# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 23 మార్చి 2024



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- ఎన్నికల నిబంధనలు అతిక్రమించవద్దు - మంథని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మంథని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్.ఐ కట్రాప్ సందీప్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ప్రారంభమైందన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. వాహనాలలో రూ.50 వేలకు మించి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకువెళ్ళ రాదని, నిబంధనలు మేర ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేసి ఐ.టి శాఖ అధికారులకు అప్పగిస్తామని తెలియజేశారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులలో ఏ ఒక్క మతాన్ని గాని, ఏ ఒక్క రాజకీయ పార్టీని గానీ కించపరిచే విధంగా మెసేజులు చేయరాదని అన్నారు. విద్వేషాలు సృష్టించే మెసేజ్ లు గ్రూపులలో



పెడితే, అడ్మిన్ తో పాటు మెసేజ్ పంపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు వీడి మద్యం షాపులు నడపరాదని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా,రోడ్ల పై మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించి ఉండి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడితే కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ముఖ్యంగా యువత గంజాయికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గంజాయి సేవించినట్లు, గంజాయి అమ్మినట్లు తెలిస్తే రహస్యంగా సమాచారం అందించి సమాజ అభివృద్ధికి తోడ్పడాల్సిందని కోరారు. గంజాయి అమ్మే వారిని, త్రాగే వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. రౌడీయిజం, గుండాయిజం చేస్తే పీడీ యాక్ట్ అమలు చేస్తామన్నారు. సివిల్ వివాదాలు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు. చట్ట పరిధిలో ఉండే ప్రతిభ పిటిషన్ వరకు పోలీస్ పరంగా న్యాయం అందించాలని కృషి చేస్తామన్నారు. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, ప్రతిరోజు గ్రామలలో సీసీ కెమెరాల నిఘా తీవ్రంగా ఉందన్నారు. అసాంఘిక కార్యక్రమాలు ఎవరి దృష్టి కి వస్తే రహస్యంగా ఫోన్ చేసి తెలియజేయాలని, వారి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయింపులో మాదిగలకు తీరని అన్యాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయింపు విషయంలో మాదిగలకు తీరని అన్యాయం జరిగిందని దళిత ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత ఐక్య వేదిక పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి మామిడిపల్లి బాపయ్య, మాదిగ శక్తి వ్యవస్థాపకులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, కోటగిరి పాపయ్య మాట్లాడుతూ పార్లమెంట్ వ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది ఉన్న మాదిగ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ కేటాయించకుండా రాజకీయ కుటుంబానికి చెందిన వారికి టికెట్ కేటాయించడం సమంజసం కాదని అన్నారు. రాజకీయాల్లో వారసత్వాలకు




అడ్డుకట్ట వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వాగ్దానం చేశారని కానీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలో మళ్ళీ అదే వారసత్వాన్ని ప్రోత్సహిస్తు న్నారని విమర్శించారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిత్వంపై పునరాలోచన చేసి మాదిగలకు టికెట్ కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ కి మాదిగలంతా అండగా నిలిచారని అలాంటి మాదిగలను విస్మరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఏడు దశాబ్దాల కాలంలో ఒక్కసారి మాత్రమే మాదిగ వర్గానికి అవకాశం కల్పించారని అధిష్టానం పునరాలోచన చేసి స్థానిక మాదిగ నేతకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తామంతా మాదిగ అభ్యర్థిని స్వతంత్రంగా పెద్దపల్లి పార్లమెంట్ బరిలో నిలిపి అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కల్లెపల్లి రవి, తాళ్లపల్లి అంజయ్య, కుమ్మరి శ్రీశైలం, మోదుంపల్లి సందీప్, సందీప్, రాజేందర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తుంది

**- బాధిత కుటుంబాలకు శ్రీరామ్ చెక్కు అందజేసిన ఎంపీపీ సంపత్, ఏజిఎం సురేష్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఇన్సూరెన్స్ పొంది వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు లైఫ్ ఇన్సూరిన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తుందని, సంపాదించే వ్యక్తి ఏ కారణం చేతనైనా చనిపోతే కుటుంబానికి అండగా ఉంటుందని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్ లు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామానికి చెందిన వెల్ది సంతోష్ స్థానిక డివో బాలే శివప్రసాద్, స్థానిక ఏజెంట్ రావి సదానందం వద్ద గత ఏడాది క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో రూ. 40 వేల పాలసీ తీసుకున్నారు. గత రెండు నెలల క్రితం పురుగుల మందు తాగి మృతి చెందారు. కాగా సంతోష్ భార్య నామిని అయిన రజిత కు రూ.8 లక్షల 43 వేల శ్రీరామ్ బీమా చెక్కు ను ఎంపీపీ నూనేటి సంపత్, ఏటీఎం అట్ల సురేష్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంపత్ యాదవ్, ఏజీఎం అట్ల సురేష్ లు మాట్లాడుతూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే కుటుంబం వీదిన వదకుండా ఆర్థికంగా కాపాడుతుందన్నారు. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత కోసం తప్పని సరి ఇన్సూరెన్స్ చేయించు కోవాలని, ఇన్స్యూరెన్స్ ప్రమాదం జరగకుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ, బోనస్ తో కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు. ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాదని





ఆరోగ్యం ఉన్నవారికి కూడా ప్రమాదాలు పొంచి ఉంటాయని, ప్రతి ఒక్కరు ఇన్సూరెన్సీ పై అవగాహన పెంచుకొని ఇన్సూరెన్స్ చేయించు కోవాలన్నారు. అది భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రజలను పొదుపు చేసుకునే విధంగా ప్రోత్సహి స్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ ఏ వెంకట్ రాజం, ఎంపీటీసీలు, నాయకులు రావి సదానందం, సుముఖం మల్లారెడ్డి, జేట్టి దేవన్న, కదురు సతీష్, గడ్డం రామచంద్రం, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్స్ బుర్ర అఖిల్, మల్లెత్తుల శ్రీనివాస్, ఎలబోయిన మహేష్, నూనె ప్రశాంత్, డెవలప్మెంట్ ఆఫీసర్ లు బాలే శివప్రసాద్, వడ్లకొండ వివేక్, అమ్ముల రమేష్, మెట్టు మధుకర్, ఏజెంట్ లు బుర్ర చిరంజీవి గౌడ్, నూనేటి శ్రీనివాస్, అనుముల సుధారాణి, రెడ్డి జంపయ్య, పూరెళ్ళ శ్రీనివాస్, నెల్లి రవీందర్, జానీ, కాసారపు శ్రీనివాస్. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్షేత్ర పరిశీలనలో ప్రభుత్వ పాఠశాల పిల్లలు





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పిల్లలు ప్రత్యక్షానుభవంతోనే పాఠ్యాంశాల్లో నిర్దేశించిన సామర్థ్యాలను సాధిస్తారని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన పాఠశాల పిల్లలను క్షేత్ర పరిశీలనలో భాగంగా స్థానికంగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌కు తీసుకెళ్లి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా వారిని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తీసుకెళ్లారు. పచ్చని చెట్లతో ప్రశాంతంగా ఉన్న ఆలయ ఆవరణాన్ని పరిశీలింప చేశారు. పిల్లల మనసుల్లో ఆధ్యాత్మికతను నింపారు. బ్యాంక్ లో ఎటిఎం, బ్యాంక్ పాస్ బుక్ ప్రింటింగ్ మిషన్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ ఇతర సిబ్బంది ఛాంబర్లను పరిశీలించారు. బ్యాంక్‌లో జరిగే ఆర్థిక లావాదేవీలు, ఇతర సేవల గురించి తెలుసు కున్నారు. పోస్ట్ ఆఫీస్ లో ఉత్తరాలు, పార్శిల్ల బట్వాడా, డబ్బులు పంపించే విధానం, వివిధ పోస్టల్ పథకాల గురించి అవగాహన పొందారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ రాహుల్, బ్యాంకు సిబ్బంది, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శివకుమార్, దేవాలయ అర్చకులు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యేలు

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణకు టికెట్ కేటా యించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు వునుకొండ శ్రీధర్ పటేల్, తదితరులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్, రత్నాపూర్ గ్రామంలో గురువారం రాత్రి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలు కుటుంబాలను పరామ ర్శించారు. రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపు తల్లి లక్ష్మీ దశదిన కర్మలో పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రత్నాపూర్ లో మాజీ సర్పంచ్ బెజ్జల రాయమల్లు మృతి చెందగా, కట్టెకొల పోషమల్లు మృతి చెందగా, కే.రామక్క మృతి చెందగా, బెజ్జల గట్టయ్య, బేజ్జల మల్లమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. ఈయన వెంట ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు కొండు అంజన్న, మండల ఎస్.సి సెల్ అధ్యక్షుడు కండె పోశం పాల్గొన్నారు.

## బిజెపి దళితమోర్చా పార్లమెంటు ఇంచార్జీగా పల్లె

**సూర్య-పెద్దపల్లి రూరల్**



భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జీగా పల్లె సదానందం ఎన్నికయ్యారు. ఈ మేఎరకు రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి డాక్టర్ బి.ఉమాశంకర్ నియామక ఉత్తర్వులు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, 30యేళ్ళుగా నిబద్ధతతో, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేయడం జరిగిందని తెలిపారు.

విద్యార్థి దశలో ఏబివిపిలో, యువకుడిగా బిజెవైఎం విభాగంలో చురుకుగా వ్యవహ రైంచి, పార్టీ ఇచ్చిన అన్ని పిలుపులను విజయవంతం చేయడంలో కృషి చేసినట్లు వివరించారు. తను చేసిన సేవలను గుర్తించి కీలక బాధ్యలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని కైవసం చేసుకునేలా దూసుకుపోతామని ధీమ వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని దళితజాతి ఓట్లను బిజెపి వేయించేలా పాటుపడు తామని తెలిపారు. కాగా, తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, దళితమోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి,బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# చేయికి జై జై... కారుకు బై బై...

**- బీటలు వారుతున్న కేటిఆర్ కంచుకోట - సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ బాటబట్టిన బిఆర్ఎస్ నాయకులు**

**- ఆ నలుగురు మారక..అసంతృప్తి చల్లారక.. - ఒకే రోజు ముగ్గురు కౌన్సిలర్లు 300 మంది అనుచరులతో కాంగ్రెస్ లోకి...**

**- కారు దిగేందుకు సిద్ధమవుతున్న మరింతమంది కౌన్సిలర్లు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కారుకు బై బై అంటూ చేతికి జై కొడుతున్నారు సిరిసిల్ల బిఆర్ఎస్ లీడర్లు. ఒక్కొక్కరుగా కారు దిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్ బిఆర్ఎస్ పార్టీకే చెందినప్పటికీ, రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఒకప్పుడు ఎదురేలేని బిఆర్ఎస్ కంచుకోటకు ఇప్పుడు బీటలు పారుతు న్నాయి. సాక్షా త్తు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సొంత నియోజక వర్గం లోని సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ పరిస్థితి నానాటికి తీసి కట్టు నాగం బొట్టులా తయా రవు తోంది. ఒకనాడు గుండెల నిండా గులాబీ జెండా.. అని పాట పాడిన నాయకులు మూడు రంగుల జెండా బట్టి పాట అందుకొని పరవశిస్తున్నారు.

**-ఆ నలుగురు మారక...అసంతృప్తి చల్లారక...**

సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీలో ఆ నలుగురుదే హవా అనేది మొదటి నుంచి వినపడుతున్న విమ ర్శలే.



ఎన్నికల అయి న తర్వాత అయినా పార్టీలో ప్రక్షాళన జరిగి కష్టపడ్డ వారికి అవకాశాలు లభిస్తా యని నాయకు లు కార్యకర్తలు ఆశించారు. కానీ పార్ల మెంటు ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో కూడా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారక రామారావు తన సొంత నియోజక వర్గంలో పార్టీ ప్రక్షాళనపై దృష్టి సారించలేదన్న ఆరోప ణలు ఉన్నా యి. కౌన్సిలర్లకు, స్థానిక నేతలకు తీవ్ర అసంతృప్తి ఉన్నప్పటికి, అవకాశం లేకపోవడంతో చాలామంది నాయ కులు కౌన్సిలర్లు ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీలో కొనసా గారు. కానీ రాష్ట్రంలో అధికారం కోల్పో వడం, పార్టీలో ప్రక్షాళన జరగకపోవడంతో తమ అసం తృప్తిని ప్రకటించేం దుకు నాయకులు ఒక్కొక్కరుగా ముందుకు వస్తు న్నారు. కష్టపడి ఎన్నికల్లో గెలిచి, ప్రజాభి మానం చూరగొ న్నప్పటికీ పార్టీలో మాత్రం సరైన ప్రాధాన్యత లేదన్న భావన నాయకుల్లో ఎప్పటి నుంచో వ్యక్తమవు తోంది.గత ఎన్నికల్లో సైతం ఆ నలుగురిపై ఉన్న అసంతృప్తితో పార్టీ కాడర్ సరిగా పనిచేయలేదన్న అంచనాలు ఉన్నాయి. ఎన్ని కల అయిన తర్వాత అయి నా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సొంత నియోజకవర్గంలో పార్టీ ప్రక్షాళన చేపడు తాడని ఆశించినప్పటికీ అది జరగ లేదు. దీంతో ఎన్నికల ముందే కండువా మారిస్తే కాంగ్రెస్‌లో ఆయనా సరైన గౌరవం పొందచ్చని ఆలోచనతో నాయకులు పార్టీ మారేందుకు సిద్ధమవు తున్నారు.



**- ఒకే రోజు ముగ్గురు కౌన్సిలర్లు 300 మంది అనుచరులు కాంగ్రెస్ లోకి..**

సిరిసిల్ల పట్టణంలో శుక్రవారం ఒకేరోజు ముగ్గురు కౌన్సిలర్లతోపాటు 300 మంది వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు కుడిక్యాల రవికుమార్, వేముల రవి, భూక్య రెడ్డి నాయక్ లు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్లుగా సత్తా చాటి బిఆర్ఎస్ లోకి వచ్చిన ఈ కౌన్సిలర్లు తమకు పార్టీలో సరైన ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కొన్ని రోజుల క్రితమే బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గుండ్లపల్లి రామానుజంతో పాటు మరో మహిళా కౌన్సిలర్ నేరేళ్ల శైలజగౌడ్ ,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ కూడా బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. వీరి బాటలోనే మరో ఐదు మంది కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు త్వరలోనే కాంగ్రెస్ లోకి చేరే అవకాశాలు ఉన్నాయని బలంగా వినిపిస్తోంది.

## వ్యవసాయ కళాశాల సందర్శించిన నాబార్డ్ బృందం

**సూర్య తంగళ్లపల్లి**



బాబు జగ్జీవన్ రావ్ వ్యవసాయ కళాశాల జిల్లెళ్లలో నాబార్డు వారి ఆర్థికసాయంతో ఏర్పాటు చేయబడిన ప్రాజెక్టు హైడ్రోపోనిక్స్ డీజీఎం నాబార్డ్ జయ ప్రకాష్, ఏజీఎం నాబార్డ్ పి మనోహర్ రెడ్డి, డి డి ఎం కరీంనగర్ క్లస్టర్ నాబార్డ్ పాల్గొన్నారు.కళాశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీదేవి ప్రాజెక్ట్ ఇన్వెస్ట్ గేటర్లు కే భవ్య శ్రీ, డాక్టర్ ఆర్ సతీష్ ప్రాజెక్టు వివరాలను విపులంగా వివరించారు. ఇలాంటి నూతన ఆవిష్కం ణలను రైతుల ముందుకు తీసుకెళ్లేందుకు ప్రాజెక్టు బృందాన్ని నాబార్డ్ వారు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ..

**- పవర్లూమ్స్ కార్మిక సంక్షేమ సంఘం ..**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేం ద్రానికి చెందిన వాసాల లచ్చయ్య తండ్రి నర్స య్య, పవర్లూమ్ కార్మికు డు గుండెపోటుతో వారం క్రితం మృతి చెందాడు. శుక్రవారం బోయినపల్లి పవర్లూమ్స్ కార్మిక సంక్షేమ సంఘం తరపున వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు దూస జనార్ధన్, ఉపాధ్యక్షులు శ్రీపతి దేవయ్య, ప్రధాన కార్యదర్శి బిల్లా రమేష్, కోశాధికారి శ్రీపతి రవీందర్, డైరెక్టర్లు బిల్లా వెంకటస్వామి, వాసాల శ్రీనివాస్ ,దేవసాని శ్రీనివాస్, భీమనాథుని శ్రీనివాస్, భీమనాథుని ఆంజనేయులు ,శ్రీపతి జనార్ధన్, మ్యాన రమేష్, పాల్గొన్నారు.

## అనంతగిరి పోచమ్మతల్లీ హుండీ ఆదాయం రూ.6.64 లక్షలు

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని అనంతగిరి గ్రామంలోని శ్రీ పోచమ్మతల్లీ ఆలయ హుండీ ఆదాయం రూ. 6,64,130 లు వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి డివి. మారుతిరావు తెలిపారు.శుక్రవారం ఆలయఆవరణలో ఉదయం నుండి హుండీ లెక్కింపు ఆలయ కమిటి చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఎంపిటిసి లు సమక్షంలో ప్రారంభం కాగా, జూనియర్ అసిస్టెంట్ కార్యాలయ సిబ్బంది పాల్గొని హుండీ లు విప్పారు.రూ. 6,64,130లు, 250 గ్రాముల వెండి,18 గ్రాముల మిశ్రమ బంగారం హుండీ లో భక్తులు వేసినట్లు తెలిపారు. వీటిని దేవాలయ శాఖ ఖాతా లో జమ చేయనున్నట్లు తెలిపారు.

## సాగునీటి కరువును సృష్టించిందే బి.ఆర్.ఎస్.

**- నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి.**

**సూర్య. ఇల్లంతకుంట**



సాగునీరు లేకుండా చేసి కరువును సృష్టించిందే బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు బి ఆర్ ఎస్ పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నా యా?. గుండెమీద చెయ్యేసి చెప్పాలని డిమాండ్ చేశారు.గత సెప్టెంబర్ నుండి వర్షాలు కురవని విషయం తెలియద అని అన్నారు. మండలంలోని అన్నపూర్ణ జలాశ యం ద్వారా 30వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పి మాట తప్పిన మాజీ ఎమ్మెల్యే రసమయి నీతులు చెపుతు ంటే నక్క సూక్తులు వల్లించినట్టు ఉందన్నారు. ప్రజల్లో ఉనికి కోసం అబద్ధాలు వీడి న్యాయంగా మాట్లాడాలని సూచించారు.ఈ సమావేశంలో పెద్ద లింగాపూర్ ఎంపీటీసీ కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్య క్షులు బడుగు లింగం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ రాజేశం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి జమాల్, ఫిషరీస్ మండల అధ్యక్షులు జెట్టి మల్లేశం, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాసు పాక రమేష్, బట్టి చంద్రమౌళి, గూడ నరేందర్ రెడ్డి, మండల కార్యదర్శి నేతబాబు, మల్లయ్య, పసుల కేశవులు, మచ్చ దాసు, బంగారు ఆంజనేయులు, తదితరులున్నారు.

## టైలరింగ్ శిక్షణతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**- నాబార్డ్ డీజీఎం స్వాతి తివారి**

**సూర్య వేములవాడ**



ఎల్ఈడీపీ మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల తయారీ,టైలరింగ్ శిక్షణతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని హైదరాబాద్ రీజినల్ ఆఫీస్ నాబార్డ్ డీజీఎం స్వాతి తివారి పిలుపునిచ్చారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులు అలాగే బోయిన్పల్లి మండలంలోని నీలోజుపల్లి గ్రామం లోని టైలరింగ్ అడ్వాన్స్ ఫ్యాషన్ డిజైనింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బెన్ఫిషరీతో నాబార్డ్ డీజీఎం స్వాతి తివారి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాటానికి ఈ శిక్షణలు వారికి దోహదపడతాయని తెలిపారు. అలాగే వారు డ్రెస్ కోడ్, మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులు వాటి తయారీ వివరాలను శిక్షణ నేర్చుకునే ట్రైనీల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరూ కూడా ఒక జెయింట్ లేబిలిటీ గ్రూపుగా ఏర్పడి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలి ఫుడ్ ప్రాసెసింగ్ లైసెన్స్ కూడా మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల తయారీ వాళ్ళు తీసుకోవాలి అలాగే టైలరింగ్ లో వాళ్లు కుట్టిన వివిధ మోడల్స్ ను డీజీఎం పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నాబార్డ్ క్లస్టర్ ఆఫీస్ ఏజియంలు ఎస్.జయప్రకాష్,పి మనోహర్ రెడ్డి,వీరితోపాటు జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,జన వికాస ప్రతినిధులు రాజు శిక్షణ ట్రైనర్స్ మనీషా రజిత వీరితోపాటు 60మంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## ఎర్త్ అవర్ ను పాటిద్దాం..

**- జే వి వి రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్**

**సూర్య బోయినపల్లి**



ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సంరక్షణకు చేపట్టే "ఎర్త్ అవర్" కార్యక్రమాన్ని పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్ మాట్లాడుతూ పారిశ్రామికీకరణ, పట్టణీకరణ మరియు జనాభా పెరుగుదల వలన భూ వాతావ రణం విపరీత కాలుష్యానికి గురవుతుంది. గ్లోబల్ వార్మింగ్, ఓజోన్ పొర క్షీణత, ఆమ్ల వర్షాలు వంటి దుష్ఫలితాలు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా విపరీత ప్లాస్టిక్ వినియోగం, రసాయన ఎరువుల వాడకం, గనుల తవ్వకం వలన భూమి కాలుష్య కాసారంగా మారుతుంది. సమీప భవిష్యత్ లో వీటిని నిలువరించ కపోతే తీవ్ర నష్టాన్ని చువిచూడాల్సి వస్తుంది. భూమిపై కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది.ఈ నేపథ్యంలో కర్బన ఉద్గారాలను తగ్గించడం, భూతాపం, వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా డబ్ల్యూ డబ్ల్యూఎఫ్ (వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్) ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచవ్యా ప్తంగా పలు నగరాల్లో గృహాలు, వ్యాపార కేంద్రాలు, ఇతర కార్యాలయాల్లో గంటపాటు విద్యుత్ కాంతులను ఆపివేసి పర్యావరణానికి మేలు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. కావున రేపు మార్చి 23న సాయంత్రం 8:30 నుంచి 9: 30 వరకు అందరం గంట పాటు లైట్లను ఆపి ఎర్త్ అవర్‌లో భాగమవుదాం. తద్వారా విశ్వ మానవాళి ఆరోగ్యం, ఆనందం, ఆదాయం , మనుగడకు బాటలు వేద్దాం అని పిలుపునిచ్చారు.

# రైతులకు సాగునీరు అందించిన ఘనత కేసిఆర్‌దే

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

సూర్య కాల్వ శ్రీరాంపూర్



రైతులకు సకాలంలో సాగునీరు అందించిన ఘనత కేసిఆర్ దే నని మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో ఒక గుంట పొలం ఎండిపోకుండా నీరు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగునీరు అందక వందలాది ఎకరాలు పూర్తి గా ఎండిపోతున్నాయని సాగునీరు అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలపై కార్యకర్తలకు, నాయకులకు చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎంపీపీ నూనెటి సంపత్ ,బిఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఒక్క ఓటమితో ఎవరూ బాధపడద్దని మొండి ధైర్యంతో ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనను మూడు నెలల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారన్నారు. ైతుబంధు నిలిపివేశారు, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆపివేశారు, పెన్షన్ల పెంపు జరగలేదు, మహాలక్ష్మి పథకం అమలు ఊసేలేదు అన్నారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి కళ్ళ ముందు ఉందని వారు అందించిన సంక్షేమం ప్రజల అనుభవంలో ఉంది. పార్లమెంట్ ఎలక్షన్స్ వేదికగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడికక్కడ నిలదీయాలి. 420 హామీలతోపాటు, ఆరు గ్యారెంటీలలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజల పక్షాన పోరాటం చేయాలని. తెలంగాణ ప్రభుత్వం హయాంలో ఒక గుంట ఎండిపోకుండా సాగునీరు అందించామని మోసపూరిత మాటలు చెప్పి అధికారంలో ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించక వందలాది ఎకరాలు ఎండి పోతున్నాయని వారు అన్నారు. కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ నాయకులు ఒకటే కుటుంబంలో ముగ్గురు టికెట్లు ఇచ్చి పక్క వారి పైన కుటుంబ పాలనా అని ఏడవడం ఎందుకని వారి విమర్శించారు. వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, కూనారం సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, కొట్టే రవీందర్, నిదానపురం దేవయ్య, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలిగిన లైట్లు ..

ఇటీవల సూర్య దినపత్రికలో తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండి కాలనీ వద్ద జాతీయ రహదారిపై గల విద్యుత్ దీపాలు వెలగడం లేదని ప్రచురించిన వార్తకు కరీంనగర్ నగర పాలక సంస్థ స్పందించి విద్యుత్ దీపాలను క్రమబద్ధీ కరించారు. దీంతో ప్రజలు ,వాహనదారులు సూర్య దిన పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య కరీంనగర్ ప్రతినిధి

సూర్య ఎఫెక్ట్





## వ్యవసాయ బావిలో పడి వివాహిత మృతి

సూర్య, ఇల్లందకుంట



వ్యవసాయ బావిలో పడి వివాహిత మృతి చెందిన సంఘటన సీతంపేట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం లోని పర్లపల్లి గ్రామానికి చెందిన జోరుక రమ గత 3 నెలలుగా మతిస్థిమితం సరిగా లేక గురువారం సీతంపేటకు మరిది కూతురు లగ్నపత్రిక కార్యక్రమానికి వచ్చి శుక్రవారం ఉదయం 7 గంటలకు పర్లపల్లికి పోతున్నానని చెప్పి వెళ్లిపోయిందని సుమారు మధ్యాహ్నం ఒంటి గంటకు సీతంపేట గ్రామానికి చెందిన రహీం వ్యవసాయ బావిలో ఎవరో చనిపోయి ఉన్నారని చెప్పగా వెళ్లి చూసేసరికి తన భార్య చనిపోయినదని జోరుకు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు.

## చల్లూరులో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

సూర్య, వీణవంక



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన గుర్రం రాజు (30) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం..... చల్లూరుకు చెందిన రాజుకు ఐదు సంవత్సరాల క్రితం వివాహం అయింది. గ్రామంలో అద్దె ఇంట్లో కాపురం ఉంటున్నారు. గత ఆరు నెలల క్రితం కుటుంబ కలహాలతో భార్య తన పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుంచి రాజు ఒంటరిగా ఉంటున్నాడు. శుక్రవారం సాయంత్రం రాజు ఉన్న ఇంటి నుంచి దుర్వాసన వస్తుందని, పక్కన ఉన్న వారు రాజు కుటుంబీకులకు సమాచారం అందించారు. వారి తలుపులు తీసి ఇంట్లో చూడగా ఇంట్లో రాజు ఉరి వేసుకుని కనిపించాడు. శరీరం నల్లబడి, కుళ్లిపోయి దుర్వాసన వస్తుంది. రెండు రోజుల క్రితమే రాజు ఉరి వేసుకొని ఉంటాడని అనుమానిస్తున్నారు. రాజు ఆత్మహత్యకు కుటుంబ కలహాలా లేక మరెమైనా కారణాలు ఉన్నాయా తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. వీణవంక ఎస్ఐ తోట తిరుపతిని వివరణ అడుగగా.... మృతదేహాన్ని పోస్టుమారం కోసం జమ్మికుంట ఆసుపత్రికి తరలించామని, కుటుంబీకుల నుంచి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

# బండి సంజయ్ ఒక్క గుడి తెలీదు... ఒక్క బడి తేలేదు.

## - మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు ఒక్క గురుకుల పాఠశాల తేలేదు.. ఒక్క నవోదయ పాఠశాల కూడా ఈ ఐదు సంవత్సరాల కాలంలో బండి సంజయ్ తీసుకురాలేదు...ఇప్పుడు ఏమి అభివృద్ధి చేశాడని ప్రజల మధ్య వచ్చి ఓట్లు అడుగుతున్నాడు అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఆర్ఆర్ కాలేజ్ మైదానంలో మార్నింగ్ వాక్ లో భాగంగా వాకర్స్ తో వినోద్ కుమార్ కొద్ది సేపు ముచ్చటించారు. ఈ సారి నన్ను కరీంనగర్ ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ ను ఒక్క వైబ్రంట్ సిటీ గా మారుస్త అని హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ చుట్టూ పక్కల నాలుగు జాతీయ రహదారులు కోసం పార్లిమెంట్ లో గళం ఎత్తిన నేను అని హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న జాతీయ రహదారులుగా మార్చిన ఘనత నాది అని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియజకవర్గం ప్రజల అభివృధి కోసం ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కు పంపించాలని తప్పకుండా మీ గొంతునై మీ సమస్యల కోసమే నేను పార్లమెంట్ లో ప్రశ్నిస్తా అని ఈ సారి తప్పకుండా నాకు అవకాశం ఇవ్వండి అని వాకెర్స్ ని విజ్ఞప్తి చేశారు. నగరం సుందరంగా తీర్చిదిదాలని ఆలోచనతో కరీంనగర్ స్మార్ట్ సిటీలో చేర్పించి 1000 కోట్ల రూపాయలు తో అభివృధి చేసాము అని అన్నారు. తను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ నుంచి హైదరాబాద్ వరకు రైల్వే లైన్ ఉండాలని ప్రధాన మంత్రి మోడీ చేతులమేదుగా పనులు



ప్రారంభం అయ్యాయని అన్నారు. అలాగే వరంగల్ నుంచి కరీంనగర్ రైల్వే లైన్ కోసం సర్వే కూడా చేయించడం కూడా జరిగింది. కానీ దుర



దృష్టవశాత్తు కొన్ని పనులు పెండింగ్ లో పడిపోయాయని ఈసారి తనను గెలిపిస్తే పనులు పూర్తి చేస్తాము అని అన్నారు. అలాగే కరీంనగర్ కు ట్రిపుల్, %చీజజు=౧%, ఐఐఎం, కోసం గట్టిగా పోరాడి తీసుకువస్తా అని హామీ ఇచ్చారు. ఈ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, పొన్నం అనిల్ కుమార్, కార్పొరేటర్ బందరి వేణు, 42వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్ రావు, కర్ర సూర్య శేకర్, మోగిలోజి వెంకట్, దులం సంపత్ కుమార్, జక్కుల నాగరాజు,సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేయాలి

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సూర్య, రాయికల్

శ్రీరామనవమి ఉత్సవాల లోగా అభివృద్ధి పనులను పూర్తి చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కరీంనగర్ పట్టబాదులో ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మండలంలోని అయోధ్య గ్రామంలో అయోధ్య రామాలయ ముందు ఫ్లోరింగ్ పనులు, ఆలయం ముందు సీసీ రోడ్డు పనుల నిమిత్తం రూ. 20 లక్షలు మంజూరు చేయగా,అట్టి పనులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని,జాతర మహెూత్సవంలోగా పూర్తిచేసి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పంచాయతీరాజ్ అధికారులకు,స్థానిక నాయకులకు సూచించారు. వీరి వెంట గ్రామ ఎంపీటీసీ రాణవేణి



# ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన నీటిని ఉపయోగించాలి సూపర్ వైజర్ ఉమ

**సూర్య కొడిమ్యాల**

శుక్రవారం రోజు ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట్ పరిధిలోని కొడిమ్యాల మండల కేంద్రము లోని అంగన్వాడీ కేంద్రంలో సిడిఎస్ సూపర్ వైజర్ ఉమ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి దినోత్సవంను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నీటి ఉపయోగాలను ఉద్దేశించి మాట్లాడుతూ మానవులు త్రాగుటకు స్వచ్ఛమైన నీరును తాగునీరు లేక మంచినీరు అంటారు. మానవునితో పాటు అనేక జీవులకు జీవించడానికి అత్యంత అవసరమైన పదార్థం నీరు, మానవుడు తన ఆరోగ్య సంరక్షణ కొరకు సురక్షితమైన మంచినీటిని వినియోగించాలి. సాధారణంగా మంచినీటిని తాగటానికే కాక ఇంటిని, వంటిని కడగటానికి, బట్టలు ఉతకటానికి, వ్యవసాయ సాగుకు ఉపయోగిస్తారు.



ప్రపంచంలోని పెద్ద ప్రాంతాలలో మానవుని అవసరానికి సరిపడినంత త్రాగు నీరు లభించటం లేదు, ఉన్న నీటి వనరులలో వ్యాధి గ్రహకాలు, వ్యాధి కారకాలు ఉండి కలుషితమయి ఉన్నాయి. అనేక దేశాలలో దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న మానవులు సురక్షితమైన మంచినీటిని త్రాగేందుకు, ఆహార తయారీలో ఉపయోగించకపోవటం వలన దీర్ఘకాలిక రోగాలతో పాటు మరణానికి గురౌతున్నారు. అనేక దీర్ఘకాలిక రోగాలకు ప్రధాన కారణం స్వచ్ఛమైన మంచినీటిని ఉపయోగించక పోవడమే అని నీటి ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోషణ పక్షం సందర్భంగా తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ మంచి పోషకాహారం తీసుకోవాలని తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని రక్తహీనత ను తగ్గించుకోవచ్చని , రోజు వారి ఆహారం లో చిరుధాన్యాలు తినడం అలవాటు చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని తెలియజేయడం జరిగింది. అనంతరం తల్లులతో పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనసూర్య , హెల్పర్ రజిత తల్లులు పాల్గొనడం జరిగింది.

# ఎసిఎల్‌ను కలిసిన హ్యూమన్ రైట్స్ డెవలప్మెంట్ ఫోరం ప్రతినిధి

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాకు నూతనంగా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం సురేంద్ర కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ భవనంలో కల లేబర్ కార్యాల యంలో, తెలంగాణ హ్యూమన్ రైట్స్ డెవలప్మెంట్ ఫోరం జగిత్యాల ప్రతినిధి ఎండి ఖాజా నయీముద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎండి ఖాజా నయీముద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుత అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గతంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా జగిత్యాలలో బాధ్యతలు నిర్వహించి కార్మికుల, ప్రజల మన్ననలను పొంది అనతి కాలంలోనే అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గా పదోన్నతి పొంది జగిత్యాల కు రావడం సంతోషంగా ఉందని, అంతేకాకుండా సురేంద్ర కుమార్ లాంటి నిజాయితీగల ఆఫీసర్ సేవలు జగిత్యాల జిల్లా ప్రజలకు అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# గోదావరిలో పడి వ్యక్తి మృతి

**సూర్య మల్లాపూర్**



ప్రమాదవశాత్తు గోదావరిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వాల్గొండ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ పబ్బ. కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. నిర్మల్ జిల్లా సూన్ మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన పుట్ట గంగారం (55) స్వగ్రామమైన పాతదామరాజ్ పల్లికి ఇటీవల వచ్చి శుక్రవారం తన కొడుకు పుట్ట సురేష్ తో కలిసి బర్రెలను మేపడానికి వాల్గొండ గ్రామ శివారులో గోదావరి తీరానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి మడుగు లో పడి మరణించడం జరిగింది. మృతుని కొడుకు పుట్ట సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీ ట్యాంకర్‌ను వాడుకుంటున్న కాంట్రాక్టర్

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామంలో సీసీ రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్లు యదేచ్ఛగా గ్రామ పంచాయతీ ట్యాంకర్‌ను సీసీ రోడ్లకు నీటి సరఫరా కోసం తన స్వంతానికి వాడుకుంటున్నారు. ప్రతి పనికి ప్రభుత్వం నుండి బిల్లులు తీసుకునే కాంట్రాక్టర్‌లు గ్రామ పంచాయతీ కి సంబందించిన ట్యాంకర్‌ను వాడుకోవడం ఏంటని గ్రామ ప్రజలు ఆచ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఇదంత తెలుసే జరుగుతుంది అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. పర్యవేక్షణ బాధ్యతలను చూడాల్సిన గ్రామ అదికారులు మండల అదికారులు చూసి చూడనట్టు వ్యవహారించడం జరుగుతుంది ఇదంత అధికారులకు తెలుసే జరుగుతుంది అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. విధులపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారుల పై కటిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే తప్పకుండా సంబంధిత అధికారుల పై తగిన చర్యలు తీసుకుంటనే భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటుంది అని లేకపోతే తూతూ మంత్రంగా గానే ఉన్నత అధికారులు ఏదో మౌఖిక హెచ్చరికలు జారీ చేస్తే మాత్రం భవిష్యత్ లో ఏం చేసిన ఏం కాదు లే అనే విధంగా ఉంటుంది అని అలా జరగకుండా తగిన చర్యలు తీసుకోని భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలి

**- బాలవికాస ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం**

**సూర్య, జమ్మికుంట రూరల్**



ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలని బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట మండల కో ఆర్డినేటర్లు సరోజన, స్వాతి లు అన్నారు. బాల వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్యర్యంలో మార్చి 22న " ప్రపంచ నీటి దినోత్సవం " ను పురస్కరించుకొని జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలవికాస కో ఆర్డినేటర్లు సరోజన, స్వాతి లు మాట్లాడుతూ "బాల వికాస సంస్థకు మాతృసంస్థయైన సోపార్ సంస్థ తరపున కెనడా దేశంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రపంచ నీటి దినోత్సవం రోజున, భారతదేశంలోని నీటిసమస్య పరిష్కారానికి సంఘీభావంగా, ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారనీ అన్నారు. దీనికి మనవంతు బాధ్యతగా, నీటి సంరక్షణే ధ్యేయంగా ర్యాలీని నిర్వహించుకుంటున్నామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకొని, భావితరాల కోసం నీటిని ఆదాచేయడమే వారికి మనం ఇచ్చే కానుకగా గుర్తుంచుకోవాలని తెలిపారు. మన ఇంటి ఆవరణలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకొని, ప్రతీ నీటి బొట్టును బందించాలనీ అన్నారు. అంతేగాక వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా ఏర్పాట్లు చేసుకొని భూగర్భ జలాలను పెంచి జలసంరక్షణ గావించాలనీ పేర్కొన్నారు. అందు కోసం అందరం చేయి చేయి కలిపి, జల సంరక్షణ గావిద్దామని అని కోరారు. సమావేశానికి హాజరైన వారందరూ కలసి, నీటిని పొదుపుగా వాడుకుంటామనీ, వర్షపునీటిని తమ ప్రాంతాలలోనే ఇంకే విధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతు అవగాహన సదస్సు



**సూర్య - మానకొండూర్**

తెలంగాణ ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్న రైతులకు మండలంలోని అన్నారం గ్రామంలో శుక్రవారం రైతు క్షేత్ర ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండోనేషియా ప్రధాన శాస్త్రవేత్త విజయన్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో వాతావరణ పరిస్థితుల అనువుగా ఉన్న డెలి ఎక్స్ లామే రకం వృద్ధి చేయ బడింది అన్నారు. వాటినే లోహియా కంపెనీ వారు దిగుమతి చేసుకొని రైతులకు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఈ రకం నీటి ఎద్దడిని తట్టుకొనే అధిక దిగుబడినిచ్చే మేలు జాతి పొట్టి రకమని పేర్కొన్నారు. ప్రతి మూడు నుంచి నాలుగు నెలలకు ఒకసారి సిరాడ్ పామ్ ఎలిట్ బృందం ఇక్కడికి వచ్చి సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలిస్తుందని చెప్పారు. లోహియా ఎడిబుల్ ఆయిల్స్ సీఈవో సిద్ధాంత్ లోహియా మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి గోల్డ్ డ్రాప్ సన్ ఫ్లవర్ ఆయిల్ పేరిట ప్రజలందరి మధ్యలోనే ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో రైతులందరికీ ఉత్తమ సేవలందిస్తూ రైతులు పండించే ఆయిల్ పామ్ గెలలను తిరిగి కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రాబోయే తరాలకు ఆయిల్ పామ్ సాగు బంగారు భవిష్యత్తుకు నాంది పలకనుందని తెలిపారు. అన్నారం గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకై హామీ ఇవ్వడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులందరికీ ఉన్న సందేహాలను వారు నివృత్తి చేశారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకై 30 ఎకరాల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని త్వరలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి,కంపెనీ సాంకేతిక సలహాదారు డాక్టర్ వై ఎస్ రంగనాయకులు,కరీంనగర్ జిల్లా లోహియా రీజినల్ మేనేజర్ కె విజయ భరత్,ఎఇవో శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొట్ల కిషన్, రైతు,పీఎఫ్ఓ చైర్మన్ పాకాల పురుషోత్తం రెడ్డి,పప్పు సమ్మయ్య,సీఇఓ కిరణ్మయి, వికాస్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఓరుగంటి రాజకుమార్, లోహియా స్టాఫ్ ప్రవీణ్ కుమార్, వేణు, సూర్య, క్రాంతి, వంశీ, శ్రావణ్, శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు...

# యువతకు ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు

**సూర్య మల్లాపూర్**



నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రతిమ, టాట, జిఎమ్‌ఆర్ ఫౌండేషన్ ఆర్గనైజర్ పి. వర్దిని అన్నారు. ఈ మేరకు మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో శుక్రవారం ఫౌండేషన్ కరపత్రాన్ని ఆవిష్కరించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్ ఎంబ్రాయిడరీ, ఆటో మొబైల్, ఎలక్ట్రికల్ హౌజ్ వైరింగ్, హెూం హెల్త్ యిడ్ లాంటి వివిధ కోర్సులలో ఉచిత విద్య, ఆచరణాత్మక శిక్షణ తరగతులు నిర్వహించి నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాల్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆసక్తి కలిగిన వారు ఫోన్ నం. 9492501465 ద్వారా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్, సత్యనారాయణ, యువకులు పాల్గొన్నారు.

# చొప్పదండి సహకార సంఘ సభ్యుల వల్లే సంఘం అభివృద్ధి



**- చైర్మన్ వెల్మ మల్లారెడ్డి**

**సూర్య, చొప్పదండి**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి 73వ వార్షిక సర్వసభ్య సమావేశం అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘ ముఖ్య కార్యనిర్వహనాదికారి కళ్యెం తిరుపతి రెడ్డి 2022-23 సం. ఆడిట్ నివేదికను, ఆదాయ వ్యయములు ఏప్రిల్ 01,2023 నుండి ఫిబ్రవరి 29 2024 వరకు అయిన జామా- ఖర్చులను సంఘ సభ్యులకు చదివి వినిపించినారు. అనంతరం అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘం 2022- 23 సంవత్సరానికి గాను 1,57,00,000 లక్షల నికర లాభం అర్జించిందని, ఇందుకు సహకరించిన రైతులకు సంఘ ఉద్యోగులకు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం వచ్చిన లాభాల నుండి సంఘ సభ్యులకు 10% డివిడెంట్ చెల్లిస్తామని తెలిపారు. ప్రతి రైతు సంఘంలో ఎరువులు, పురుగు మందులు, పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేసి సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున 13 మందికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి,కళ్యెం లక్ష్మరెడ్డి,రేవెల్లి బాలయ్య,మంగలారపు మల్ల రెడ్డి,లంబు రాజి రెడ్డి,నాంపెల్లి మల్లయ్య,కోస్న తిరుపతి రెడ్డి,బండారి కొమురయ్య, సత్తు నర్సయ్య, దుర్గం పద్మ, మాజీ సంఘ అధ్యక్షులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గుంటి మల్లయ్య మాజీ జడ్పీటీసీ ఇప్పనపెల్లి సాంబయ్య ,మాజీ డీసీఓ ఇంద్ర సేన రెడ్డి,మాజీ డైరెక్టర్లు గుర్రం విలాస్ రెడ్డి,గుర్రం నంది రెడ్డి, అన్నాడి జగన్మోహన్ రెడ్డి , సంఘ సభ్యులు, రైతులు,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావును కలిసిన నాయకులు

**సూర్య, ఇల్లంతకుంట**



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు ను హైదరాబాద్ లోని ముగ్దం భవన్ లో శుక్రవారం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మంద సుదర్శన్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే తో నాయకులు తాళ్లపెల్లి లక్ష్మన్, గంగిపెల్లి శంకర్, బోయిని తిరుపతి లు ఈ సందర్భంగా దళిత సమస్యలు వున్నాయని, వాటి పరిష్కారానికై చర్చించినట్లు తెలిపారు.

# వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - త్రాగునీటి సరఫరాపై సంభందిత శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాబోయే వేసవి కాలంలో సమృద్ధిగా త్రాగునీరు అందించే విధంగా పటిష్ట కార్యాచరణ రూపొందించి దాని అమలుకు కృషి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రాబోయే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాపై మండల, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరా పకడ్బందీగా ఉండేలా చూడాలని, చిన్న ఇబ్బంది ఎదురైనా సమస్య తీవ్రత ఎక్కువ చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, పక్కా ప్రణాళికతో మనం చర్యలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రతి వార్డు, మున్సిపల్ వార్డులు, చివరి హ్యాబిటేషన్ వరకు త్రాగునీటి పరిస్థితిపై మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు క్షేత్ర స్థాయిలోపర్యటించి వాస్తవిక నివేదికను మంగళవారం సాయంత్రం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా కోసం స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీల వద్ద అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, స్థానిక సంస్థల పరిధిలో చేయు పనుల కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి అడ్డు రాదని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలలో ప్రతి వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయిస్తూ నీటి సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ, నీటి సమస్య ఉత్పన్నమైన చోట సంబంధిత అధికారితో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే వేసవిలో ప్రణాళికా బద్ధంగా నీటి సరఫరా చేపట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, నీటి లీకేజీలను సత్వరమే పరిష్కరి స్తూ చర్యలు తీసుకోవాలని, అవకాశం ఉన్నచోట హ్యాండ్ పంపులు, నీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మండలాల వారీగా త్రాగునీటి సరఫరా స్థితిగతులపై మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో., జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యూ ఎస్., పబ్లిక్ హెల్త్ ఈ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డి.ఈ.ఈలు, డివిజనల్ పంచాయత్ అధికారులు, ఎం.పి. ఓలు, ఏ.ఈ.ఈలు, తదితరులు పాల్గొన్నారు.

## 183 క్వార్టర్‌లు ఖాళీ...కేటాయించినవి 27 క్వార్టర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు ఆర్జీ-3 అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహి స్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కొరకు శుక్రవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు పై కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 32 మంది ఉద్యోగులు హాజరై , 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఆర్జీ-3 ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివైపిఎం గుర్రం శ్రీహరి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి , ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తో పాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది నల్లవేల్లి మహేందర్, సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సాయం అందజేసిన సుందరం ఫౌండేషన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పాత ఎస్.సి కాలనీలో పేద కుటుంబానికి చెందిన ఆరెల్లి మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ లు జంగపల్లి లక్ష్మణ్, దాసరి రాంచందర్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, ఆరెల్లి పీరయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియాలో పర్యటించిన సర్వే జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా లోని ఓసిపి-1, ఓసిపి-2 ఉపరితల గనులను శుక్రవారం కార్పొరేట్ జీ.ఎం (సర్వే) జైను ల్లాబద్దిన్ సందర్శించారు. ప్రాజె క్టులలో నడుస్తున్న పనులను, అలాగే ప్రాజెక్టుల ప్రణాళిక పటాన్ని పరిశీలించారు. మొదటిసారి ఏరియాను సందర్శించినందుకు గాను జి.ఎం కార్యాలయం నందు సర్వే అధికారులు, ఉద్యోగులు వారిని సన్మానించారు. ప్రాజెక్టు అధికారులు నలజాల రాధాకృష్ణ, కుర్మా రాజేందర్ , మేనేజర్ కె.వి.రామారావు, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన రెడ్డి, వివిధ గనుల సర్వే అధికారులు జి.ఎల్.రాజు, డి.యానంది శెట్టి, నారాయణ, మహేందర్, శ్రీనివాస్ తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పొదుపు, భీమా పథకాలపై ఖైదీలకు అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్**



తపాలా శాఖ పొదుపు, భీమా పథకాలపై శుక్రవారం ఖైదీలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ సబ్ జైల్ లో ఖైదీలకు పలు పథకాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ యు. మహేందర్ మాట్లాడుతూ సమాజ ఆర్థిక అభివృద్ధికి పోస్టల్ పొదుపు పథకాలు, తపాలా భీమా పథకాలు ఎంతో మేలు చేస్తాయని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి వయోజనులకు, వృద్ధాప్యంలో ఉన్న వారికి సైతం పోస్టల్ పథకాలు వినియోగించుకోవటానికి అర్హులు అని అన్నారు. ఆక్సిడెంటల్ భీమా పథకంలో చేరే 18 నుండి 65 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వాళ్ళు కేవలం సంవత్సరంకు 520 రూపాయలు లేదా 755 రూపాయలు చెల్లించినట్లితే 10 లక్షలు లేదా 15 లక్షలు ప్రమాద భీమాకు అర్హులు అని అన్నారు. సదస్సు అనంతరం పలువురు సిబ్బంది తపాలా జీవిత భీమా పథకంలో చేరారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపెరిండెంట్ గణేష్, సిపిసి సూపర్ వైజర్ పత్తి అమర్నాథ్ రెడ్డి, పోస్ట్ మాన్ సంపత్, హరీష్, రాజేష్, శివాజీ, సత్యం, స్వామి, జైలు సిబ్బంది, ఖైదీలు, వైద్యులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు వైద్య పుస్తకాలు అందజేత



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్‌లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు వైద్య పుస్తకాలను సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అందచేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పూర్తిస్థాయిలో సింగరేణి యాజమాన్యం ఉచిత వైద్యం కల్పించాలని, ఇప్పటికే కోట్లాది రూపాయలు లాభాలు సాధిస్తున్న సింగరేణిలో వైద్యం అనేది కరువైందని, సరైన పరికరాలు లేక పూర్తిస్థాయిలో డాక్టర్లు నియమించక ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు. అదే విధంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రెండో రకం పౌరునిగా చూస్తున్న యాజమాన్యం ఈ కార్మికులకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం కల్పించుటలో వైఫల్యం చెందుతుంది కాబట్టి కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికైనా మెరుగైన వైద్యం కల్పించాలని లేదా ఈఎస్ఐ క్రింద కన్వర్ట్ చేసి ఆ విధంగా నైనా కాంట్రాక్టు కార్మికులకు తగు న్యాయం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు సంతోష్, శ్రీనివాస్, ఓదేలు, సది, మొండయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ పక్వాడ

**సూర్య బోయినిపల్లి.06**



బోయినిపల్లి మండలం నీలోజిపల్లి, రామన్నపేట గ్రామలలో అంగన్ వాడి కెంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతల పిల్లల తల్లులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు. పిల్లల పుట్టిన రోజు,అక్షరాబ్యాసం చేసారు. ఈ కార్యక్రమంలో నీలోజిపల్లి అంగన్వాడి టిచర్ అవుల లక్ష్మి, అశవర్కర్, కమిటీ సభ్యులు పాల్గోన్నారు. రామన్నపేట గ్రామంలో అంగన్ వాడి టీచర్ ఈడుగు విజయ, అశవర్కర్ తిరుమల,వివో, పిల్లల తల్లులు, సభ్యులు పాల్గోన్నారు.

## ఏఎస్ఐ అంత్యక్రియల్లో పాల్గొన్న అడిషనల్ డిసిపి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న మార్కొండ కిషన్ బుధవారం నాడు గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. కాగా అంత్యక్రియల నిమిత్తం వారి స్వగ్రామమైన తిమ్మా పూర్ మండలం మన్నెంపల్లికి భౌతికకాయాన్ని తరలించి, శనివారం నాడు జరిపారు. ఈ అంత్యక్రియల్లో అడిషనల్ డీసీపీ (ఏఆర్) అనోక్ జైన్ పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్) శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం.



**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం రోజు పెద్దపల్లి బి ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓదెల మండల బి ఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి గడ్డపై బి ఆర్ఎస్ జండా ఎగురుతుందని ఆయన అన్నారు. కెసిఆర్ నా మీద నమ్మకంతో పెద్దపల్లి టికెట్ కేటాయించారని నన్ను గెలిపించి ఆయన నమ్మకం నిలబెట్టాలని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కష్టపడి ఎన్నికల్లో విజయం సాధించి పెద్దపల్లి ఎంపీ స్థానాన్ని కెసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎంపీపీ కూనారపు రేణుకాదేవి, జెడ్ పి టి సి గంట రాములు ,మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి , ప్రజాప్రతినిధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసీడీఎస్ సూపర్వైజర్ గంగ లక్ష్మి**



**సూర్య కోనరావుపేట**

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగ లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 2 లో పోషణ అభియాన్ లో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు సీమంతాలు, ఆరు నెలల నుండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తహీనత నివారించుట కొరకు అధిక పోషకాలు గల కూరగాయలు ఆకుకూరలు క్యారెట్ బీట్రూట్ పాలు కోడిగుడ్లు తీసుకోవాలని వివరించారు. చిరుధాన్యాలు అయినా కొర్రలు, సామలు, ఊదలు, అండ్ కొర్రలు, రాగులు, జొన్నలలో లభించే పోషకాల ప్రాముఖ్యత వివరించారు. రసాయనాలు లేనటువంటి తాజా రుచికరమైన కూరగాయలు, పండ్లను పెరటి తోటల పెంపకం ద్వారా పొందవచ్చని తెలిపారు. పోషణ్ పక్కాడా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగ లక్ష్మి, డి- హబ్ జనరల్ స్పెషలిస్ట్ దేవిక, డిహబ్ ఫినాన్సియల్ లిటరసీ రమ్య, సఖి సెంటర్ నుండి సరిత, అంగన్వాడి టీచర్లు నర్మద, అరుణ, గర్భవతులు బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# సామాజిక, రాజకీయ దోపిడికి పాల్పడిన కాకా కుటుంబాన్ని తరిమికొట్టండి

**- లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారు - బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

సూర్య-గోదావరిఖని:

సీనియర్ పార్లమెంటేరియన్ దివంగత జి.వెంకటస్వామి (కాకా) కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో రాజకీయ, సామాజిక దోపిడికి పాల్పడ్డారంటూ బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ సంచలన ఆరోపణలు, వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ ఆవిర్భావం నుండి ఇక్కడ ఎన్నికైన ఎంపీ అభ్యర్థులు ఈ ప్రాంత అభివృద్ధిపై ఏమాత్రం కూడా దృష్టి సారించలేదని ఆరోపించారు. కాకా నాలుగు పర్యాయాలు ఇక్కడి నుంచి ఎంపీగా గెలిచినప్పటికీ, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసి కొడుకులతో వ్యాపారాలు పెట్టించి లక్షల కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. ఇప్పటికే కాకా ఇద్దరు కొడుకులు ఎమ్మెల్యేలుగా ఉండగా, కొత్తగా పెద్దపల్లి ఎంపీ స్థానానికి కాకా మనవడిని తీసుకువచ్చి పెట్టడం పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో పెద్దపల్లి



పార్లమెంట్ మొత్తంలో ఎక్కడ కూడా ఎస్సీ నాయకులు లేరా.. ఎక్కడో ఉన్న కాకా మనవడిని తీసుకువచ్చి పెట్టడాన్ని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని దళిత సంఘాలు ఏ విధంగా స్పందిస్తాయో చూడాలని అన్నారు. కాకా కుటుంబాన్ని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో నుండి తరిమి కొడితే ఇక్కడున్న దళితులకు ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేలు, ఎంపీగా గెలిచే అవకాశం ఉంటుందనే వాస్తవ విషయాన్ని గమనించాలని గోమాస కోరారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కాకా కుటుంబం వందల కోట్ల రూపాయలు సంపాదించి, ఇతర రాష్ట్రాలలో ఫ్యాక్టరీలు, కర్మాగారాలను నిర్మించడం జరిగిందని, పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో కనీసం ఇక్కడి నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగ అవకాశం కల్పించేందుకు వారు చేసిన ప్రయత్నం ఏంటో చెప్పాలంటూ సవాలు విసిరారు. సంపాదించుకున్న కోట్ల రూపాయలను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వివేక్ కొడుకును తీసుకువచ్చి ఎంపీగా బరిలోకి దింపుతున్నారని, తనపై అనవసరంగా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకుండా, దేశ రక్షకుడైన నరేంద్ర మోడీని మరో మారు ప్రధానిని చేసేందుకు బిజెపి పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గోమాస శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బల్మూరి వనిత అమరేందర్ రావు, పర్వతాలు, సోమారపు లావణ్య, గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి రవీందర్, కాసిపేట శివాజీ, కందుల సంధ్యారాణి, జక్కుల నరహరి, మహావది రామన్న తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

05 సూర్య పెద్దపల్లి ప్రతినిధి

మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి పౌష్టికాహారం తీసుకుంటూ చురుగ్గా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరెట్‌లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మనం ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆహారం తీసుకుంటే మన బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారనే అంశాన్ని మహిళలు గుర్తించుకోవాలని కలెక్టర్ అన్నారు.







మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో ఆనందంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని , పాలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్డు వంటి పోషక విలువలు గల ఆహారం సమృద్ధిగా తీసుకోవాలని అన్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు చురుగ్గా ఉండాలని ప్రతి రోజు కొంత దూరం నడిచే అలవాటు చేసుకోవాలని, మన సు ప్రశాం తంగా ఉంచుకోవా లని, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు సూ చించే వ్యాయామాలు తప్పని సరిగా చేయాలని కలెక్టర్ కోరారు. డాక్టర్లు సూచించే వ్యాయా మాలు చేస్తే ప్రసవం సాధారణంగా సులభంగా పూర్తవుతుందని, ఇంట్లో పెద్దమ్మలకు, అమ్మలకు సాధారణ ప్రసవం జరిగిందని, సాధారణ ప్రసవాల వల్ల అనేక లాభాలు ఉంటాయని, సాధారణ ప్రసవాలతో మహిళలు త్వరగా కోలుకుంటారని , బిడ్డల ఆరోగ్యానికి సాధారణ ప్రసవాలు మేలు చేస్తాయని, సిజేరియన్ ఆపరేషన్ల జోలికి వెళ్ళ వద్దని కలెక్టర్ తెలిపారు. దేశానికి భవిష్యతైన పిల్లలను గర్భిణి మహిళలు మోస్తున్నారని, మీ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ చేతుల మీదుగా కార్యక్రమానికి విచ్చేసిన గర్భిణీ మహి ళలకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనం నిర్వహించారు. అనంతరం పోషణ్ పక్వాడ పక్షం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిచే చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.కృపా బాయి, సి.డి.పి.ఓ. కవిత, అంగన్వాడీ సూపర్వైజర్ లు, టీచర్ లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- అల్లర్లు సృష్టించాలని చూస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

సూర్య-గోదావరిఖని:

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం పట్టణంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల్లో నమ్మకం, భరోసా, భద్రత కలిగించేలా సీఆర్పీఎఫ్ బలగాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ మీదుగా లక్ష్మి నగర్, రమేష్ నగర్, తిలక్ నగర్, పరశురాం నగర్ నుండి జవహర్ లాల్ నెహ్రు స్టేడియం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, సిఆర్పీఎఫ్ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ప్రజలకు ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించమని, సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి కమీషనరేట్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో అక్రమం గా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువుల అక్రమ రవాణా ను అరికట్టేందుకు చెక్ పోస్ట్ ల దగ్గర, జిల్లా పరిధిలో ఆకస్మికంగా, పకడ్బందీగా నాఖబందీ,



వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఏ.ఇంద్రసేనా రెడ్డి, రవీందర్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లింగ మూర్తి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

సూర్య తంగళ్ళపల్లి



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి, మం డల స్పెషల్ ఆఫీసర్ వీరబుచ్చయ్య మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్చి 31 వరకు ఇంటి పన్నులు, ఇతర పన్నులు 100% పూర్తి చేయాలని,వాటిని ఆన్లైన్ నందు నమోదు చేపించాలని,ప్రతి రోజు కూడా గ్రామ పంచాయతీ నందు ఉదయము 6 గంటల నుండి ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త సేకరణ చేయాలని అట్టి కలెక్షన్ కంపోస్ట్ షెడ్డు కు పంపించి డిక%శీ%పోస్టు మార్చి ఎరువు తయారు చేసి గ్రామ పంచాయితీకి ఆదాయము వనరులు పెంచాలని, వేసవికాలంలో ప్రతి గ్రామ పంచాయతీ నందు ప్రతి ఇంటి యజమానికి నీటి సరఫరా చేయాలి ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా చూసుకోవాలి ప్రతి గ్రామ పంచాయతీ నందు నీటి సమస్య ఉన్న యెడల వెంటనే 24 గంటలలో నీటి సమస్య పరిష్కరించాలని,ప్రతి గ్రామ పంచాయతీ నందు వృతి వ్యాపార లైసెన్సులు లేకుండా ఎవరూ షాపులు నిర్వహించకూడదని,ప్రతి ఒక్కరు కూడా ఆన్లైన్ ద్వారా లైసెన్సులు తీసుకొని వృత్తి వ్యాపారం చేయాలని,గ్రామ పంచాయతీ నందు గృహ నిర్మాణము,ఆస్థి మార్పిడి,లైసెన్సులు,లేఔట్,హౌస్ టాక్స్ అస్సెమెంట్ సంబంధించిన దరఖాస్తులు సిటిజన్ నియమావళి క్రమము పెండింగులో లేకుండా జారి చేయవలేనని,పంచాయతీ అభివృద్ధి సూచిక సంబంధించిన ఆన్లైన్ మొత్తం రేపటి వరకు ఆన్లైన్ పూర్తి చేపించాలని,ప్రతి రోజు ఉదయము 7 గంటల నుండి 9 గంటల లోపు డి.యెస్.ఆర్ హాజరు నమోదు కావాలి యాప్ నందు వచ్చినా పనులు మొత్తం కూడా చేపించి వాటి యొక్క ఛాయా చిత్రాలను యాప్ నందు నమోదు చేయాలని,ప్రతి గ్రామ పంచాయతీ నందు సమాచార హక్కు చట్టము,సిటిజన్ చాట్స్,వివరాలు ప్రజలకు కనిపించే విధముగా ఏర్పాటు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో ఎఫ్ఎసి.ఎం.పి.డి.ఓ జోగం. రాజు, పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థుల కుటుంబాలకు చేయూత

**- రూ.లక్ష అందించిన కుకునూర్ వినోద్ కుమార్**

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలంలోని చందనపూర్ గ్రామానికి చెందిన కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్ర భారతిలో నిరుపేద విద్యార్థుల కుటుంబాలకు గౌరవ అధ్యక్షుడు వినోద్ కుకునూర్ లక్ష రూపా యల ఆర్థిక సహాయం అందించినట్లు ఫౌండర్ ఎండీ ఫయాజుద్దీన్ తెలిపారు. గతంలో వినోద్ కుకునూర్ మండలంలోని చందనాపూర్ తో పాటు పలు పాఠశాలలకు విరాళాలను అందించారని. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారని వివరించారు. పేద విద్యార్థులకు ఆర్థికసాయం చేశారని, స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టారన్నారు. అమెరికాలో ఉంటున్నా వినోద్ కుకునూర్ కు స్వదేశంపై ఎంతో మమకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రన్నారు. ఇందులో భాగంగా రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిరుపేద విద్యార్థుల కుటుంబాలకు ఆర్థికంగా చేయూత అందించినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు రూ. లక్ష సహాయం -అందించిన కెవిన్ ఫ్రెండ్లీ వ్యవస్థాపకుడు వినోద్ కుమార్ కుకునూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కన్నుల పండువగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

సూర్య,రాయికల్

రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండువగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య,మంగళ వాయిద్యాల నడుమ,భక్తులు గోవిందా! జై శ్రీమన్నారాయణ! అంటూ నామస్మరణ చేస్తుండగా ఆలయ అర్చకులు జగన్మోహన్ ఆచార్యులు,రఘునాథ ఆచార్యులు,లక్ష్మణా చార్యుల వేద మంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణ అనంతరం భక్తులు స్వామి వారికి ఓడిబియ్యం,కుడుకలు కనుములు సమర్పించారు. కళ్యాణ అనంతరం స్వామివారిని తులాభారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొమ్ముల రాధా ఆది రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మహిపతిరెడ్డి,మాజీ సర్పంచులు సామల లావణ్య వేణు,నారాయణ గౌడ్, శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి,అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,కనపర్తి శ్రీనివాస్,గ్రామ సేవా సమితి అధ్యక్షులు కంటే విష్ణు,నాయకులు సురకంటి చినరాజురెడ్డి,బద్దం సుజాత,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ప్రణాళికలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ - అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక ఫోకస్..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి నిబంధనల ప్రకారం, అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్, మంచిర్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాహుల్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణపై ఏ.ఆర్.ఓ లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రూపొందించుకున్న ప్రణాళికను ఈ సందర్భంగా ఏ.ఆర్.ఓ లు తెలియజేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక కార్యాచరణతో చేపట్టాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల, రామగుండం వంటి అర్బన్ ప్రాంతాలలో ఓటరు నమోదు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమలు అమలు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్



కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్లు , పోలింగ్ కేంద్రాలకు త్రాగునీటి సౌకర్యం మొదలగు పనులు నిబంధనలు పాటిస్తూ చేపట్టాలని అన్నారు. ప్రతి ఒక్క ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్పులు అందేలా చూడాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికల సమయంలో నగదు, ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు తప్పని సరిగా పాటించాలని, సామాన్యులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జరగాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ హక్కు వినియోగించే అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం యంత్రాలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను పక్కాగా ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టార్ అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకొని వారి విధులు పక్కగా నిర్వహించేలా చూడాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా అవసరమైన అనుమతులను అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఏ.ఆర్.ఓ లు అందిస్తారని, హెలిపాడ్ అనుమతులను ఏ జిల్లాలో ఉంటే ఆ జిల్లా ఎన్నికల అధికారులు అందిస్తారని, పార్లమెంటు స్థాయి వాహన అనుమతులు రిటర్నింగ్ అధికారి కార్యాలయం అందిస్తుందని, ప్రచార వాహనాలు అనుమతులు ఏ.ఆర్.ఓ, వాహనాలలో ప్లే చేసే కంటెంట్ కు ఎంసిఎంసి కమిటీ అనుమతి తప్పనిసరి అన్నారు. సి-విజల్ యాప్ విస్తృతంగా వినియోగించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల, చెన్నూర్, మంథని, పెద్దపల్లి ఆర్డీవోలు, డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యేలు

**సూర్య పెద్దపల్లి**

పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు పార్ల మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణకు టికెట్ కేటా యిం చడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమం త్రిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు వునుకొండ శ్రీధర్ పటేల్, తదితరులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లద్నాపూర్, రత్నా పూర్ గ్రామంలో గురువారం రాత్రి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలు కుటుంబాలను పరామ ర్శించారు. రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొద్ద బాపు తల్లి లక్ష్మీ దశదిన కర్మలో పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రత్నాపూర్ లో మాజీ సర్పంచ్ బెజ్జల రాయమల్లు మృతి చెందగా, కట్టెకొల పోషమల్లు మృతి చెందగా, కే.రామక్క మృతి చెందగా, బెజ్జల గట్టయ్య, బేజ్జల మల్లమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. ఈయన వెంట ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు కొండు అంజన్న, మండల ఎస్.సి సెల్ అధ్యక్షుడు కండె పోశం పాల్గొన్నారు.



# గడ్డం వంశీ కి మద్దతుగా స్వీట్ల పంపిణీ.

**సూర్య ఓదెల**

పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీని నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం వంశిని అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలిపిస్తామని ఆయన అన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ ప్రకటించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ,సీఎం రేవంత్ రెడ్డి లకు మంత్రి సుధీర్ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి ,గాజుల శివశంకర్ ,గడ్డం బన్నీ ,గట్టు సమ్మయ్య , అలుగువెల్లి రవీందర్, ఉప్పుల సదయ్య, పలకల కరుణాకర్ రెడ్డి ,అలిగివెల్లి తిరుపతిరెడ్డి , ఉరుకొండ వెంకటి ,సదయ్య, తీర్థాల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పరిశీలనలో ప్రభుత్వ పాఠశాల పిల్లలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పిల్లలు ప్రత్యక్షానుభవంతోనే పాఠ్యాంశాల్లో నిర్దేశించిన సామర్థ్యాలను సాధిస్తారని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన పాఠశాల పిల్లలను క్షేత్ర పరిశీలనలో భాగంగా స్థానికంగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌కు తీసుకెళ్లి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా వారిని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తీసుకెళ్లారు. పచ్చని చెట్లతో ప్రశాంతంగా ఉన్న ఆలయ ఆవరణాన్ని పరిశీలింప చేశారు. పిల్లల మనసుల్లో ఆధ్యాత్మికతను నింపారు. బ్యాంక్ లో ఎటిఎం, బ్యాంక్ పాస్ బుక్ ప్రింటింగ్ మిషన్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ ఇతర సిబ్బంది ఛాంబర్లను పరిశీలించారు. బ్యాంక్‌లో జరిగే ఆర్థిక లావాదేవీలు, ఇతర సేవల గురించి తెలుసుకున్నారు. పోస్ట్ ఆఫీస్ లో ఉత్తరాలు, పార్శిల్ల బట్వాడా, డబ్బులు పంపించే విధానం, వివిధ పోస్టల్ పథకాల గురించి అవగాహన పొందారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ రాహుల్, బ్యాంకు సిబ్బంది, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శివకుమార్, దేవాలయ అర్చకులు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు బాధ్యతతో పని చేయాలి

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ -సిబ్బంది ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి పనిచేయాలి**

**- సోషల్ మీడియా పోస్ట్ లపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

శాంతియుత వాతావరణంలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు అధికారులకు సూచించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు,సిబ్బంది నిర్వహించవలసిన విధి విధానాలపై ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పని చేస్తూ,ఎన్నికల నియామావళి ఉల్లంఘనాలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనదని,ఎన్నికల పక్రియ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు.ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజూ,పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తరువాతి రోజు పోలీస్ సిబ్బంది



నిర్వహించవలసిన విధుల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్న ఎస్పి,గత ఎన్నికలలో నేర చరిత్ర ఉన్నవారు, రౌడీషీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితా సిద్ధం చేసుకోని వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అక్రమ నగదు,మద్యం,ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,ప్రతి పోలీస్ స్టేషన్ లో వాహనాల తనిఖీ, డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు.

**- సోషల్ మీడియా పోస్ట్ లపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి.**

లోక్ సభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని ఎస్పీ వెల్లడించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, చిత్రాలు షేర్ చేయవద్దని కోరారు. అనవసర మెసేజ్లు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. యువత కేసులపాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని, కేసులు అయితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని అఖిల్ మహాజన్ వెల్లడించారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీలు,సి.ఐ లు ,ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయింపులో మాదిగలకు తీరని అన్యాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయింపు విషయంలో మాదిగలకు తీరని అన్యాయం జరిగిందని దళిత ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత ఐక్య వేదిక పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి మామిడిపల్లి బాపయ్య, మాదిగ శక్తి వ్యవస్థాపకులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, కోటగిరి పాపయ్య మాట్లాడుతూ పార్లమెంట్ వ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది ఉన్న మాదిగ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ కేటాయించకుండా రాజకీయ కుటుంబానికి చెందిన వారికి టికెట్ కేటాయించడం సమంజసం కాదని అన్నారు. రాజకీయాల్లో వారసత్వాలకు



అడ్డుకట్ట వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వాగ్దానం చేశారని కానీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలో మళ్ళీ అదే వారసత్వాన్ని ప్రోత్సహిస్తు న్నారని విమర్శించారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిత్వంపై పునరాలోచన చేసి మాదిగలకు టికెట్ కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ కి మాదిగలంతా అండగా నిలిచారని అలాంటి మాదిగలను విస్మరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఏడు దశాబ్దాల కాలంలో ఒక్కసారి మాత్రమే మాదిగ వర్గానికి అవకాశం కల్పించారని అధిష్టానం పునరాలోచన చేసి స్థానిక మాదిగ నేతకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తామంతా మాదిగ అభ్యర్థిని స్వతంత్రంగా పెద్దపల్లి పార్లమెంట్ బరిలో నిలిపి అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కల్లెపల్లి రవి, తాళ్లపల్లి అంజయ్య, కుమ్మరి శ్రీశైలం, మోదుంపల్లి సందీప్, సందీప్, రాజేందర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.